


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 348 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ మంగళవారం 20 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-

## డాక్టర్ మౌమిత ఘటన దోషునీ ఉరి తియ్యాలి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: భారతదేశం సిగ్గుపడే సంఘటన కోల్ కత్తాలో డాక్టర్ మౌమిత మరణం చాలా బాధ కలిగించింది అని దళిత నాయకులు ఉల్లంరవి అన్నారు. ఈ సందర్భంగా అయన ప్రకటన లో తెలియజేస్తూ భారత దేశంలో ఈటువంటి సంఘటన జరగడం చాలా హేయమైన చర్య స్వర్గీయ మిగతా 2లో..

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ మండలంలో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం కోరుకొండ మండల ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మిగతా 2లో..

## జూనియర్ డాక్టర్ నిందుతుడిని కఠినంగా శిక్షించాలి



మల్కిపురం, విశ్వంవాయిస్ న్యూస్ : డా చొప్పల వెంకట రత్నం మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటి శ్రీదీప్తి స్కూల్ అఫ్ నర్సింగ్ కళాశాల మల్కిపురం విద్యార్ధులు కలకత్తా లో వైద్య విద్యార్ధిని పై జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ మిగతా 2లో..

### అన్నా క్యాంటీన్‌కు శిష్టా లోషిత్

# రూ.కోటి విరాళం





**పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం అభినందనీయం: లోకేష్**

**చంద్రబాబు, లోకేష్‌ల స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు : లోహిత్**

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న కార్యక్ర మాలతో ప్రేరణ పొందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి



కోఆర్డినేటర్ శిష్టా లోషిత్ అన్న క్యాంటీన్ల నిర్వహణకు కోటి రూపాయలు విరాళం అందజేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ కు ఈ మేరకు మిగతా 2లో..

### గ్రామ సభల నిర్వహణపై పవన్ కళ్యాణ్

## కీలక ఆదేశాలు



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 23వ తేదీన గ్రామ సభల నిర్వహణ చేపట్టాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఏపీ సచివాలయం నుంచి సోమవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ, అందుకు సంబంధించిన విధి విధానాలపై పవన్ మిగతా 2లో..

### నీట్ విజేత

## రేష్మ నైషితకు అభినందలు



మండపేట టౌన్ న్యూస్ : నీట్ లో ఆలిండియా 165 ర్యాంకు సాధించిన ఎలుబండి రేష్మ నైషిత ను శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అభినందించారు. మండపేట మండలం, జెడ్.మేడపాడు గ్రామానికి చెందిన ఎలుబండి రేష్మ మిగతా 2లో..

### వాడవాడలా

## రక్షాబంధన్ వేడుకలు



రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ : అనురాగబంధం... ఆత్మీయతాను రాగాల రక్షాబంధన్ వేడుకను యువత, చిన్నారులు సోమవారం మండలంలో వాడ వాడలా ఉల్లాసంగా రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు మిగతా 2లో..

## కాజులూరులో నిరసన తెలియజేసిన ఉపాధ్యాయులు



**జూనియర్ డాక్టర్ మోమిత పై దాడిని కండిస్తూ నినాదాలు**

కాజులూరు, విశ్వంవాయిస్ న్యూస్ వెస్ట్ బెంగాల్ లో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారానికి నిరాసనగా కాజులూరు మండలం గొల్లపాలెంలో యుటిఎఫ్ ఆద్వర్యంలో భారీ నిరసన తెలిపి,నినాదాలు ఇచ్చిన ఉపాధ్యాయులు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ మండల మహిళా అధ్యక్షురాలు మిగతా 2లో..

### 2026లోనే శాసనసభ

## స్థానాల పెంపు

### స్పష్టం చేసిన కేంద్రం



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో శాసనసభ స్థానాల పెంపు 2026లోనేనని కేంద్రం స్పష్టం మిగతా 2లో..

### మరో రెండు రోజుల్లో నామినేటెడ్

## పదవులు ప్రకటన ?



అమరావతి,. విశ్వంవాయిస్ న్యూస్ టీటీడీ చైర్మన్ గా టీవీ 5 అధినేత బి.ఆర్ నాయుడు / సుప్రీం కోర్ట్ మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, మహిళా కమిషన్ చైర్మన్ గా చంద్రగిరి ఎంఎల్‌ఏ పులవర్తి నాని సతీమణి సుధారెడ్డికి అవకాశాలు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ గా మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు. ఏపీఐఐసీ మిగతా 2లో..

### పోలవరంలో లాభాలు సంపాదించాలని

## చంద్రబాబు ఆలోచన

**చంద్రబాబు ఎన్నికలకు ముందు చేసిన ప్రచారం అధికారంలోకి వచ్చి నెరవేర్చటం లేదు**



రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సిటి ప్రెస్ క్లబ్ లో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వాలు జాగ్రత్తగా పని చెయాలి...2016 లో వరద మళ్లింపు కోసం స్పిల్ వే పనులు చేయకుండా కాఫర్ డ్యాం పనులు చేపట్టడం వల్లే దయాఫ్రం వల్ల దెబ్బతినిందని అంతర్జాతీయ నిపుణులు కమిటీ బృందం తీర్చింది. దయా ఫ్రమ్ వాల్ సామర్థ్యం పట్టించుకోకుండా ఎగువ కాఫర్ డ్యాం పనులు చేపట్టడంపై అంతర్జాతీయ నిపుణుల కమిటీ విస్మయం వ్యక్తం చేసింది.ప్రధాన డ్యామ్ ప్రాంతం మరింత కోతకు గురి కాకుండా, 2020లో మాజీ సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదే విషయాన్ని అంతర్జాతీయ నిపుణుల కమిటీ బృందం కూడా స్పష్టం చేసింది. మూడు పనులు ఒకేసారి చేపట్టడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఇరిగేషన్ శాఖ మంత్రి ఒప్పుకున్నారు.ఢిల్లీలో వైయస్ జగన్ ధర్నా మిగతా 2లో..

### డా. కార్తీక్ సింగంపల్లి ఆధ్వర్యంలో మహిళా జూ.డాక్టర్ మౌమిత హత్యకు

## నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్: కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో మహిళా జూ.డాక్టర్ దారుణ అత్యాచారం మరియు హత్యకు నిరసనగా స్థానిక గోకవరం బస్ స్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక ఉద్యమ నాయకుడు డా. కార్తీక్ సింగంపల్లి ఆధ్వర్యంలో మహిళా జూ. డాక్టర్ హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ప్రాణాలు పోసే వైద్య వృత్తిలో ఉన్న మహిళలకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలు పనిచేసే చోట భద్రత మిగతా 2లో..

### పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఆర్.ఏ.సి.సి

## ఐ.సి.యు హాస్పిటల్

**ఆర్ఏసిసిఐసి హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్**



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో అత్యాధునికమైన అన్ని రకాల సౌకర్యాలతో ఆర్ఏసిసి ( రాజ మండ్రి అడ్వాన్స్ క్రిటికల్ కేర్ ) ఐసియు హాస్పిటల్ అందుబాటులో ఉందని రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం రాజమండ్రి దానవాయి పేట లోని యూనివర్సల్ హాస్పిటల్ 3 ఫ్లోర్లో ఆర్. ఏ. సి. సి. ఐసియు హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

### అక్రమ బియ్యం తరలింపుకు అడ్డుకట్ట వేయడంలో

## చెక్ పోస్ట్ సిబ్బంది కీలకపాత్ర పోషించాలి

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ పోర్టులో అక్రమ బియ్యం తరలింపు నియంత్రించడంలో చెక్ పోస్టులు వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అత్యంత కీలకమైన పాత్ర మిగతా 2లో..



### వంద రోజుల లక్ష్యాన్ని

## పూర్తి చేయాలి

**హౌసింగ్, మెప్మా అధికారులతో పాటు లేబర్ ఏజెన్సీలకు కమిషనర్ భావన ఐఏఎస్ ఆదేశం**



కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ హౌసింగ్‌కు సంబంధించి నిర్దేశించిన వంద రోజుల లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అటు అధికారులు, ఇటు లేబర్ ఏజెన్సీలు కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. సోమవారం మధ్యాహ్నం కమిషనర్ నగరపాలక సంస్థలో మెప్మా, హౌసింగ్ తదితర శాఖల అధికారులతో సమావేశమయ్యారు. కొమరగిరి లే అవుట్‌లో మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## డాక్టర్ మౌమిత ఘటన దోషునీ ఉరి తియ్యాలి

డాక్టర్ మౌమిత మరణం చింతిస్తూ..ఆమెను హత్యాచారం చేసి హత్య చేయడం ఆమె మృతదేహం లో ఎముకలు కూడా విరుగుపోయే విధంగా హత్యచేయడం వెనుక నిందితుడు ఎవరు ఇంత సపోర్ట్ చేశారు,వెనుక ఉన్న వారు ఎవరు సీఐడి దర్యాప్తు చెయ్యాలి,నిందితుడు దొరకడం జరిగింది,ఇటువంటి సంఘటనపై దర్యాప్తు త్వరతగితిని పూర్తి చెయ్యాలి,నిందితుడిని కఠినమైన శిక్ష ఉరి తియ్యాలి అని అపుడే డాక్టర్ మౌమిత ఆత్మ శాంతిస్తుంది, మహిళలకు ఇంకా పటిష్ట మైన చట్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావాలి అని ఉల్లం రవి డిమాండ్ చేశారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా కెమెరా సృష్టికర్త "డాగురె" చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డాగ్ రే జిందాబాద్, ఫోటోగ్రాఫర్ ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసి, మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నపు వెంకట్, ఉపాధ్యక్షులు ముక్కపాటి శ్రీరామచంద్రమూర్తి తదితరులు అసోసియేషన్ ఆవశ్యకత, ఫోటోగ్రాఫర్లు కష్టమర్లతో ఏ విధంగా మెలగాలి అనే అంశాలను సవివరంగా వివరించారు. ప్రభుత్వం మీద ఆధారపడకుండా స్వశక్తితో జీవిస్తున్న ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సాధు, దుర్గారావు, వెంకీ, పెంటాజి, మురళి, సతీష్, కిషోర్, సాయి, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## కఠినంగా శిక్షించాలి

అత్యాచారం చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అలానే నిధుతులను ఉరి తీయాలని నినాదాలు చేస్తూ విద్యార్థినిలు అందరు బారి ర్యాలీ నిర్వహించారు.మల్కిపురం మెయిన్ సెంటర్లో మానవహారం నిర్వహించారు.ఈ ర్యాలీ లో కళాశాల ప్రిన్సిపల్,కే శ్రీ సుధ,విద్యార్థి సంఘాల ముఖ్య సలహాదారుడు తాడి సహదేవ్,ఎం.వేంకటేశ్వర రావు మరియు అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పోల్గొన్నారు.ఈ కారిక్రమం లో శ్రీ దీప్తి కళాశాల ఇంటర్,డిగ్రీ మరియు నర్సింగ్ విద్యార్థినీలు అందరు బారి సంఖ్య లో పోల్గొన్నారు.

## కీలక ఆదేశాలు

కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం పరిధిలో 46 రకాలైన పనులు చేపట్టవచ్చని అన్నారు. ఈ పథకం ద్వారా రూ. వేల కోట్లు నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. ప్రతి రూపాయి బాధ్యతతో వ్యయం చేయాలని.. ఉపాధి హామీ పథకం లక్ష్యం అందుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకం పనులు అమల్లో బాధ్యత తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సోషల్ ఆడిట్ విభాగం పకడ్బందీగా వ్యవహరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి పీఆర్, ఆర్డీ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో 26 జిల్లాల నుంచి జడ్పీ సీఈవోలు, డీపీఓలు, డ్వామా పీడీలు, మండలాల నుంచి ఎంపీడీఓలు, ఈవో పీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపీఓలు హాజరయ్యారు.

## తెలియజేసిన ఉపాధ్యాయులు

డి.మిన్నీ కుమారి మాట్లాడుతూ జూనియర్ డాక్టర్ పై జరిగిన దాడిని ఖండించాలని,దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.అదేవిధంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలో తల్లిని,చెల్లిని,కూతురుని చూడాలని,దోషులను శిక్షించాలని డిమాండ్ చెయ్యడం జరిగింది. ఈ అకృత్యాన్ని నిరసిస్తూ ఈ నిరసన కార్యక్రమంలో 70 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు ముఖ్యంగా యుటిఎఫ్ మహిళా కార్యదర్శి అమ్మాజీ,జిల్లా కార్యవర్గ సభ్యురాలు గౌతమీ,ప్రధాన కార్యదర్శి గణేష్,అధ్యక్షులు భాను ప్రకాష్,జిల్లా సభ్యులు సాపే శ్రీనివాస్,మండల కోశాధికారి సుధీర్,దుర్గా ప్రసాద్,సత్యనారాయణ,రమేష్ మహిళా ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## స్థానాల పెంపు

రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 (3) ప్రకారం 2026లో జనాభా లెక్కల అనంతరమే ఏపీలో 175 నుంచి 225 శాసనసభ స్థానాలు తెలంగాణలో 119 నుంచి 153 శాసనసభ స్థానాల పెంపు నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడే ఎస్సీ ఎస్టీ స్థానాల పునఃసర్దుబాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభ జన చట్టం -2014ను న్యాయమంత్రిత్వ శాఖ ద్వారా మార్చి1, 2014న గెజిట్ లో ప్రచురించినట్లు వివరించింది. లోక్ సభలో తెరాస ఎంపీ బాల్కసు మన్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి హరిభాయ్ చౌదరి ఈ మేరకు లిఖిత పూర్వకంగా సమాధానం తెలిపారు.

## పదవులు ప్రకటన ?

( ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ) చైర్మన్ గా కడప జిల్లాకు చెందిన ప్రవీణ్ కుమార్ రెడ్డి. ఫుడ్ కమిషన్ చైర్మన్ గా టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి. ఎస్సీ కమిషన్ చైర్మన్ గా మాజీ ంంత్రి పీతల సుజాత. ఎస్టీ కమిషన్ చైర్మన్ గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ( ఏ డి సి ) చైర్మన్ గా మాజీ మంత్రి ఆలపాటి రాజా. దాదాపు ఖరారైనట్టు సమాచారం.

## చంద్రబాబు ఆలోచన

చేశారు..అనంతరం మదనపల్లిలో ఫైల్స్ కాలిపోయాయి.. పోలవరం వాస్తవాలను అంతర్జాతీయ నిపుణుల కమిటీ చెప్పిన వెంటనే ధవళేశ్వరం ఆర్ అండ్ ఆర్ కార్యాలయంలో ఫైల్స్ కాలిపోయాయి. ఇప్పటికే వైఫల్యం చెందిన ప్రభుత్వం కేవలం ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనకున్న మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తుంది.చంద్రబాబు కేంద్రంతో అలయన్స్ లో ఉన్నారు... కొట్లాది రూపాయలు నుంచి తీసుకొస్తారని ప్రజలు భావిస్తున్నారు...ప్రజలకు మంచి చేయలేక ప్రతిపక్షాలను టార్గెట్ చేసుకొని ఈ ప్రభుత్వం నడుస్తోంది... ఈ పద్ధతి ప్రజాస్వామ్యానికి మంచిది కాదు...చంద్రబాబు ఎన్నికలకు ముందు ఏం ప్రచారం చేశారో వాటిని అధికారంలోకి వచ్చి ఒకటి కూడా నెరవేర్చటం లేదు...ప్రజలను మోసం చేయటానికి ప్రభుత్వం పేద అరుపులు అరుస్తుంది..కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చటానికి తనకున్న మీడియా బలాన్ని ఉపయోగిస్తుంది..దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి...2014లో రాష్ట్రం కోల్పోయిన ఆదాయం పోలవరం పూర్తి అయితే వస్తుందని ఆశించాం. బిజెపి, కాంగ్రెస్ లు రాష్ట్రాన్ని విడదీసేది సమయంలో పదేళ్లు ప్రత్యేక హెూదా ఇస్తామని ప్రకటించారు. పోలవరాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తి నిధులు ఇచ్చి పూర్తి చేయాలి. టిడిపికి సహాయంగా ఉన్న జనసేన కూడా కేంద్రంలో భాగస్వాములుగా ఉన్నారు. 2016 మే 2 న పోలవరం పనులు ప్రారంభించిన సమయంలో చంద్రబాబు ఈ ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రమే చేపడుతుందని ప్రకటించారు. పోలవరంలో లాభాలు సంపాదించాలని మాత్రమే చంద్రబాబు ఆలోచించారు. స్పెషల్ కేటగిరి స్టేటస్ కు బదులు ప్రత్యేక ప్యాకేజ్ తీసుకున్నారు దీనివల్ల రాష్ట్ర ప్రజలు ఎంతో నష్టపోయారు. పోలవరంలో అద్రస్తోపాటు పోలవరం ప్రాజెక్టులో ప్రధానంగా ఆర్ అండ్ ఆర్ గురించి కూడా ఆలోచించాలి.కాపర్ డ్యామ్ చేపట్టే నాటికే స్పిల్ వే పూర్తయి ఉండాలి.కాపర్ డ్యామ్ పూర్తి కాకుండానే డయాఫ్రమ్ వాల్ పనులు ప్రారంభించారు.పోలవరం ప్రాజెక్టు ను చంద్రబాబు ఏటీఎంలా వాడుకుంటున్నారని ప్రధాని మోడీ నేరుగా ఆరోపించారు.చంద్రబాబు తీసుకున్న అనాలోచితం నిర్ణయాల వల్ల ఈ రాష్ట్రం భారీగా ప్రజాధనాన్ని నష్టపోయింది.చంద్రబాబు ఈ ప్రాజెక్టు లో వచ్చే ఆదాయాన్ని గురించి మాత్రమే ఆలోచించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు.స్పిల్ వే పూర్తి చేయకుండా చంద్రబాబు అనాలోచితంగా తీసుకున్న చర్యల వల్లే డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది అని ఆయన విమర్శించారు.

## నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

కల్పించేందుకు సంస్థ యాజమాన్యాలు ప్రభుత్వాలు మరింత చొరవ చూపాలని కోరారు. ఒత్తిళ్లకు లొంగకుండా నేరస్తులను పట్టుకుని కఠినంగా శిక్షించినప్పుడే మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారికి భయం కలుగుతుందన్నారు. ఈ ఘోరం వెనుక ఉన్న అసలు నేరస్తులను అరెస్టు చేసేంతవరకు ఉద్యమం కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి. సుబ్బారెడ్డి, సున్నం అంజి, రవి కుమార్, రేవతి, కుమారి మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## కీలకపాత్ర పోషించాలి

పోషించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. కాకినాడ పోర్టు వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సీఎస్డీటీలు, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్, వీర్వోలు, టెక్నికల్ సిబ్బందితో సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భావన, పౌరసరఫరాలు, పోలీస్, పోర్టు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ పోర్టుకు సంబంధించి నిత్యం ఇతర దేశాలకు వివిధ రకాల ఎగుమతులు జరుగుతుంటాయన్నారు. పోర్టులో జరిగే ఎగుమతుల్లో బియ్యం ఎగుమతులే అధిక శాతం ఉంటాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు పౌష్టికాహారంతో కూడిన బియ్యాన్ని అందించాలని ఉద్దేశంతో పౌరసరఫరాల శాఖ ద్వారా ఉచితంగా అందిస్తున్న బియ్యాన్ని అక్రమంగా రీసైకిలింగ్ చేసి ఇతర దేశాలకు తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ పోర్ట్ లో అక్రమ బియ్యం ఎగుమతులను అరికట్టే చర్యల్లో భాగంగా బొంబాయి కాట, శక్తి గేట్ వద్ద రెండు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, మంగళవారం నుంచి రెండు చెక్ పోస్టులు 24 గంటలు పని చేస్తాయని ఆయన తెలిపారు. ఈ రెండు చెక్ పోస్టు ల వద్ద చెక్ పోస్టు డ్యూటీ అధికారులు తనిఖీ చేసి గేటు పాస్ ఇవ్వడం జరుగుతుందని, తదుపరి వాహనాలు పోర్ట్ లో అన్ లోడ్ చేసుకుని బీఓసీ గేటు ద్వారా బయటకు వచ్చే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. కాకినాడ పోర్టు నుంచి అక్రమ బియ్యం ఎగుమతులు నియంత్రించేలా చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అత్యంత కీలక పాత్ర పోషించాలన్నారు. రోజుకు మూడు షిఫ్ట్ లలో సిబ్బంది విధులకు సంబంధించి ఇప్పటికే షెడ్యూలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి నిత్యం వెయ్యి నుంచి పదకొండు వందల లారీలు కాకినాడ పోర్టుకు బియ్యం తరలిస్తూ ఉంటాయన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, అక్రమ బియ్యం తరలింపునకు అడ్డుకట్ట వేయాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పోర్టులోకి అనుమతించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద క్యూ లో ఎక్కువ వాహనాలు ఉండకుండా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సిబ్బందికి జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ.ప్రసాద్, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.బాలసర్వతి, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, కాకినాడ పోర్టు అధికారి కె.ధర్మశాస్త్ర, కాకినాడ అర్బన్ తహశీల్దార్ జితేంద్ర ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.సి.యు హాస్పిటల్

ఆయన మాట్లాడుతూ ఆరుగురు యువ డాక్టర్లు కలసి అంతర్జాతీయ ప్రమాణాలతో ఆర్ఏసిసి ఐసీయూ హాస్పిటల్ లో ప్రారంభించారని తెలిపారు.ఈ హాస్పిటల్ పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. మెడికల్ చెక్ అప్ తోపాటు అన్ని రకాల వైద్య సౌకర్యాలు ఒకే చోట అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు ఈ హాస్పిటల్ అందుబాటులో ఉంటుందని అన్నారు. వైద్య రంగానికి రాజమహేంద్రవరం కేంద్ర బిందువుగా మారిందని అన్నారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమండ్రి అడ్వాన్స్ క్రిటికల్ కేర్ ఐ సి యు ప్రారంభించిన యువ డాక్టర్లను అభినందించారు.డాక్టర్లు చంద్రమౌళి బృందానికి ఈ సందర్భంగా అభినందించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక సౌకర్యాలతో హాస్పిటల్ ఏర్పాటు చేశారని అన్నారు. వైద్యం కోసం హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాలకు వెళ్లకుండా రాజమండ్రి లోనే ఆధునిక వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. ప్రజలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలకత్తాలో వైద్యురాలు అత్యాచారం హత్య సంఘటన దేశాన్ని కలచివేసింది అన్నారు. ఈ సంఘటన ప్రతి ఒక్కరు ఖండించాలని పేర్కొన్నారు. నైట్ డ్యూటీ లో ఉన్న డాక్టర్లకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ హాస్పటల్ వద్ద పోలీస్ నైట్ డ్యూటీ ఉంచాలని కోరారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి మాట్లాడుతూ మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు సామాన్యుడికి అందుబాటులోకి తీసుకువచ్చిన డాక్టర్ చంద్రమౌళి బృందానికి అభినందనలు తెలిపారు. ఆర్ ఏ సి సి ఐ సి యు హాస్పిటల్ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఉన్నత శిఖరానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. డా. తాటికొండ చంద్ర మౌళి, ఎం.డి డి.ఎం (క్రిటికల్ కేర్ మెడిసిన్), మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల ప్రజల ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి ఆర్ ఏ సి సి హాస్పిటల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ హాస్పిటల్ పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో అన్ని రకాల సౌకర్యాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ చైర్మన్ డాక్టర్ గన్నీ భాస్కర్ రావు, చిత్ర దర్శకుడు బుచ్చి బాబు సన, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఐఎంఏ అధ్యక్షులు డా. గురు ప్రసాద్, ఐ ఎం ఏ కార్యదర్శి పిడుగు విజయభాస్కర్ ,డా. అరుమిల్లి ప్రసాద్ చౌదరి, డా. ఎస్ ఎస్ సి చక్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి చేయాలి

గృహ నిర్మాణాలపై సమీక్షించారు. అక్కడ ఎన్ని ఇళ్లు నిర్మాణంలో ఉన్నవి? ఎంత మంది పూర్తి చేసుకున్నారు? ఇంకా ఎంత మంది పూర్తి చేయాల్సి ఉంది? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రూఫ్ లెవెల్, రూఫ్ క్యాస్ట్ లెవెల్లో ఉన్న ఇళ్లు ఎన్ని? వంటి విషయాలపై ఆరా తీశారు. ఈ ఏడాది అక్టోబర్ చివరి నాటికి వీటన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు. మొత్తం 1103 ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో పనుల్లో జాప్యం లేకుండా చూడాలని, అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాల్సిందేనని సూచించారు. అయితే ఇళ్ల లబ్ధిదారులు వారి వాటా సొమ్ము ఇవ్వకపోవడం వల్లే నిర్మాణంలో జాప్యం జరుగుతోందని లేబర్ ఏజెన్సీల నిర్వాహకులు తెలిపారు. దీనిపై కమిషనర్ స్పందించి లబ్ధిదారులకు ఈ విషయమై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపైనా దృష్టి సారించాలని కమిషనర్ తెలిపారు. బేస్‌మెంట్ లెవెల్లో ఉన్న గృహాలను కూడా పూర్తి చేయించే బాధ్యతకు కూడా అధికారులదేనన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ అండ్ డిప్యూటీ కలెక్టర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేఎస్ఎన్ రెడ్డి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఇన్‌చార్జి టీపీఆర్ఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.కోటి విరాళం

రూ. కోటి చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్... శిష్టా లోహిత్ ను అభినందించారు. లోహిత్ ఇప్పటికే కార్యకర్తల సంక్షేమ నిధి కోఆర్డినేటర్ గా సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. అన్నా క్యాంటీన్ల కోసం లోహిత్ లాంటి పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడు ఆకలితో ఉండకూడదన్నది చంద్రబాబు గారి ఆశయమని పేదల ఆకలి తీర్చేందుకు ఎంత ఖర్చుచేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువనేత శిష్టా లోహిత్ మాట్లాడుతూ... అయిదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదలు నరకం చూశారని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో వారి కళ్లల ఆనందం కనబడుతోందని చెప్పారు. చంద్రబాబునాయుడు, లోకేష్ ల స్ఫూర్తితో ఇకముందు కూడా సంక్షేమ కార్యక్రమాలకు తమవంతు సహాయ,సహకారాలు అందిస్తానని చెప్పారు.

## రేష్మ నైషితకు అభినందలు

నైషిత కు నీట్ లో ఆలిండియా 165 ర్యాంకు రావటంతో సోమవారం మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ను కలిసారు. ఎమ్మెల్యే వేగుళ్ళ రేష్మ నైషిత ను దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్, ఈదిపల్లి మంగరాజు, అత్తిలి వెంకన్నబాబు, ఎలుబండి నాగేశ్వరరావు, పిడుగు శ్రీహరిరావు, తదితర్లు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ వేడుకలు

రాయవరం, పసలపూడి, సోమేశ్వరం, చెల్లూరు, వెంటూరు, మాచవరం, వెదురుపాక తదితర గ్రామాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక షామియానాల వద్ద ఉదయం నుంచి రాఖీలను కొనుగోలు చేస్తూ యువత సందడి చేశారు. సోదరులకు రాఖీలను కట్టి మిఠాయి తినిపించారు. చిన్నారులు, యువత రక్షాబంధన్ ను ఆనందంగా నిర్వహించుకున్నారు. ఇటీవలే బిక్కవోలు నుంచి రాయవరం బదిలీపై వచ్చిన ఎస్సై పి.బుజ్జిబాబుకు బిక్కవోలు నుంచి వివిధ మహిళా సంఘాలు రాఖీలు కట్టి సోదర అభిమానాన్ని చాటుకున్నారు. తోబుట్టువులకు రక్షాబంధన్ కట్టిన పలువురు మహిళలు మిఠాయిలు పంచారు.

### అనధికార లేఔట్‌లపై కలెక్టర్‌కి

## జనసేన శిరంగి ఫిర్యాదు



కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ : కాకినాడ రూరల్ మండలం చీడిగా, గంగనాపల్లి, కొవ్వాడ, రేపూరు గ్రామాలలో ఇరిగేషన్ కాలువలు పూడ్చివేసి అనధికారిక లేఔట్ లో కలిపేస్తున్నారని వీటిని తక్షణం సర్వే చేసి అనధికారిక లేఔట్ల లలో వేసిన రోడ్లను తొలగించాలని జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి శిరంగి శ్రీనివాసరావు కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. మరియు తూరంగి మాజీ ఎంపీటీసీ జనసేన నాయకులు వాసంశెట్టి త్రిమూర్తులు తూరంగి లో అనధికారి కట్టడాలు, ఇరిగేషన్ కాలువలు ఆక్రమణలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

### జనసేన సిద్ధాంతకర్తను

## కలిసిన మేకల కృష్ణ



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ : మాజీ ఐఏఎస్. అధికారి, జనసేన పార్టీ సిద్ధాంతకర్త, ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ను విశాఖపట్నంలోని ఆయన స్వగృహంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం గ్రామ జనసేనపార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ మర్యాదపూర్వకంగా ఆదివారం సాయంత్రం కలిశారు. తాను శంఖవరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులుగా నియమితులైన నేపధ్యంలో మర్యాద పూర్వకంగా మొదటి సారిగా తమ్మిరెడ్డి శివశంకర్ కలిసి పూలగుత్తెను బహుకరించారు. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి శివశంకర్ పార్టీ గురించి మాట్లాడుతూ జనసేన పార్టీని శంఖవరంతో పాటు మిగతా ప్రాంతాల్లోనూ కూడా బలోపేతం చేయడానికి కృషి చేయాలని మేకల కృష్ణకు జనసేన పార్టీ సిద్ధాంతకర్త, ప్రధానకార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ఆదేశించారు. దీంతో అలా కృషి చేస్తానని బదులిచ్చి, ఆయనకు కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

### అన్నాచెల్లెళ్ల అనురాగానికి

## చిహ్నంగా రక్షాబంధన్

### ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: అన్నా చెల్లెలు అనురాగానికి చిహ్నంగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని సోదరీమణులు సోదరులకు కట్టిన రాఖీతో సోదరీమణులకు రక్షగా అను రాగం ఆప్యాయతలకు ప్రాతికిగా సోదరీ మణులు నిలుస్తారన భరోసాతో ఇద్దరి మధ్య బంధం మరింత బలోపేతంగా నిలుస్తుందని ఆకాంక్షిస్తారు. సోమవారం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నా చెల్లెలు అన్నదమ్ములకు ఆప్యాయంతో రాఖీ కట్టి, హారతులు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అన్నదమ్ములు అక్క చెల్లెలు హక్కున చేర్చుకొని తోచిన కానుకలిచ్చి సకుటుంబ సపరివారంగా సహపంక్తి భోజనాలు చేశారు.

### వర్గీకరణ వ్యతిరేకంగా ఈ నెల 21 న

## బంద్‌ను జయప్రదం చేయండి



రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం నియోజక వర్గం కాజులూరు మండలం మాలల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 21 దేశ వ్యాప్తంగా బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా కాజులూరు మండల పరిధిలో వున్న వ్యాపారస్థులు,ప్రజలు సహకరించాలని ఎస్సి వర్గీకరణ వ్యతిరేక కమిటీ కోరారు.

### విజయవాడలో నూతన

## ఈఎస్ఐ హాస్పిటల్





విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ : విజయవాడ నందు కార్మిక కర్మ గారాలు బాయిలర్స్ ఐ.యం.యస్. శాఖ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఈ.ఎస్.ఐ హాస్పిటల్ నూతన ప్రాంగణం ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్యవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యధితులుగా హాజరైనారు.అనంతరం మంత్రి ఈఎస్ఐ హాస్పిటల్ ప్రారంభించడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్దె రామ్మోహన్ రావు, విజయవాడ తూర్పు శాసనసభ్యులు హాజరయ్యారు. వీరితోపాటు కార్మిక కర్మ గారాలు బాయిలర్స్ మరియు ఐఎంఎస్ శాఖ అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## ఈ ప్రశ్నకు బదులేది?

గృహ బంధనాలను, పురుషాధిక్యతను ఛేదించుకొని ఇప్పుడిప్పుడే మహిళలు బయటి ప్రపంచంలోకి అడుగు పెడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో తమ ప్రతిభా సామర్థ్యాలను చాటుకుంటున్నారు. అయితే, పనిచేసే చోట సాధారణ శ్రామికుల నుంచి ఉన్నతోద్యోగుల వరకూ ఎదురౌతున్న లైంగిక వేధింపులు సమాజాన్ని చీడ పురుగులా పట్టి పీడిస్తున్నాయి. మహిళలకు భద్రత కరువౌవుతోంది. బయటకు వెళ్లినవారు క్షేమంగా తిరిగి రావడం ప్రశ్నార్థకంగా మారింది. కోల్‌కతా ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనపై ఆందోళనలు నిరసనలు జరుగుతుండగానే ఉత్తరాఖండ్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళుతున్న నర్సుపై హత్యాచారం జరిగింది. మహిళలకు కనీస భద్రత లేని సమాజాన్ని నాగరికమైందని అనగలమా? ఆడపిల్లలపై అకృత్యాలకు తెగబడుతోన్న కీచకులను శిక్షించలేనప్పుడు అది చట్టబద్ధమైన పాలన అనగలమా? ఇది ఏ ఒక్కరి ప్రశ్నో కాదు దేశంలో జరుగుతున్న హత్యాచార ఘటనలపై ఎందరో మహిళలు అడుగుతున్న ప్రశ్నలు. 'అర్థరాత్రి స్వతంత్రం అంధకార బంధురం/ అంగాంగం దోపిడైన కన్నతల్లి జీవితం/ ఇదే నేటి భారతం భరతమాత జీవితం' అంటాడు మహాకవి శ్రీశ్రీ. 'ఎఫ్‌బి వాల్‌పైనో, ఎక్స్ హ్యాండిల్‌లోనో స్పందిస్తే సమాధానం దొరకదు. మువ్వన్నెల జెండా రెపరెపలాడే వేళ ఈ హత్యాచారంపై స్వతంత్ర భారతం స్పందించాలని, నడివీధిలోకొస్తేనే పాలకుల్లో కదలిక వస్తుందని, అదీ అర్ధరాత్రి రోడ్డు ఎక్కి నిరసన తెలపాలని' కోల్‌కతాకు చెందిన 29 ఏళ్ల రిమ్‌జిమ్ సిన్హా పిలుపునిచ్చింది. సిన్హా పిలుపు సామాజిక మాధ్యమాల్లో జాతీయ గీతంలా మార్మోగింది. ఎందరో యువతీ యువకులు రోడ్డెక్కారు. మహిళలకు భద్రత కల్పించాలని దేశమంతా ఒక్కటిగా నినదిస్తోంది. కోల్‌కతా వీధుల్లో గొంతువిప్పిన నిరసన జ్వాలలు ఇప్పుడు దేశమంతా వెల్లువెత్తుతున్నాయి. 'అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా సెమినార్ హాల్‌కి వెళ్లడం ఎందుకు?' అని స్వయానా ఆర్జీకార్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అంటే, 'పెందరాళే ఇంటికి చేరుకోక ఎందుకీ పెత్తనాలు' అని మరో పురుషపుంగవుడు సణిగితే, 'ఆడవాళ్లంతా రోడ్డెకుతున్నారు మంచిదే కానీ, మిమ్మల్ని మీ మొగుళ్లు కొడితే, మా పూచీకాదు' అని సాక్షాత్తూ ఆ రాష్ట్ర మంత్రే వాక్రుచ్చితే ఇలా నోరు పారేసుకున్నవారందరి మస్తిష్కాల మకిలి వదలగొడుతూ బాలికల నుంచి వృద్ధుల వరకూ అంతా పిడికిలి బిగించారు. తమ భద్రతపై నినదిస్తున్నారు. వీరికి జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. భారతావని ప్రగతిపథంలో దూసుకుపోవాలంటే మహిళా భాగస్వామ్యం పెరగాలి. పని ప్రదేశాల్లోనే కాదు, సురక్షితంగా ఇంటికి చేరగలిగే పరిస్థితి వుండాలి. లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చెయ్యాలి. అప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సాధికార మౌతుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ప్రజా రాజధానిగా అమరావతి



2014లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం గుంటూరు జిల్లా తుళ్లూరు, మంగళగిరి ప్రాంతంలోని 29 గ్రామాలలోని 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో అమరావతి రాజధానిని ప్రకటించింది. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలోని 56 మండలాలతో 8352 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో క్యాపిటల్ రీజియన్ (సిఆర్‌డిఎ) ఏర్పాటు చేశారు. 2014–19లో తెలుగుదేశం ప్రభుత్వం తాత్కాలిక సచివాలయం, శాసనసభ భవనాల నిర్మాణాలతో సరిపెట్టింది. ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని హామీ ఇచ్చిన మోడీ, కేంద్ర బిజెపి ప్రభుత్వం 1500 కోట్ల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నది. అమరావతి శంకుస్థాపనకు వచ్చిన మోడీ చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి ఇచ్చి ఎ.పి ప్రజల నోట్లో మట్టి కొట్టారు. జగన్ మాట తప్పారు. మడమ తిప్పారు. మూడు రాజధానుల పేరుతో రాజధానిని, రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారు. 9617 కోట్ల రూపాయల అంచనాలతో అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలను అర్థంతరంగా నిలిపివేశారు. 10 శాతం నుండి 95 శాతం వరకు పూర్తయిన కట్టడాలను పూర్తిచేయలేదు. వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. వృధాగా పడేశారు. భూములు ఇచ్చిన రాజధాని రైతులకు కౌలు సక్రమంగా చెల్లించలేదు. రాజధాని ప్రజలకు ఇచ్చిన చట్టబద్ధమైన హామీలను గాలికి వదిలేశారు. ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభమైన విధ్వంసం కొనసాగింది. ఉద్యమించిన రైతులను అణిచివేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారు. కేంద్రం, బిజెపి ప్రేక్షక పాత్ర వహిస్తూ కపట నాటకమాడింది. రాజధానికి, మాకు సంబంధం లేదంటూ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అమరావతిలో 40 కేంద్ర ప్రభుత్వ సంస్థలకు స్థలాలు కేటాయించినా నిర్మాణాలు చేపట్టలేదు. రైల్వే ప్రాజెక్టుల ప్రస్తావనే మరిచారు. నేడు దేశ ప్రజలు బిజెపికి మెజారిటీ సీట్లు ఇవ్వకుండా బలాన్ని కుదించారు. టిడిపి, జెడియు తదితర పార్టీల మద్దతుతో బిజెపి, మోడీ ప్రభుత్వం నడుస్తోంది. ఈ స్థితిలోనైనా రాజధాని అమరావతికి, రాష్ట్రానికి నిధులు ఇస్తారని ప్రజలు ఆశపడ్డారు. విభజన చట్ట ప్రకారం రాజధాని నిర్మాణ పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. రాష్ట్ర సర్కార్ 51,687 కోట్ల రూపాయలతో తొలి అంచనాలు రూపొందించినా, కేంద్ర బడ్జెట్‌లో 15 వేల కోట్ల రూపాయలు రాజధానికి గ్రాంట్ కాకుండా ప్రపంచ బ్యాంకు నుండి అప్పు ఇస్తామని ప్రకటించి మరోసారి నిరాశపరిచారు. విభజన చట్టంలో పొందుపరిచిన విజయవాడ–అమరావతి మెట్రో రైల్ ఊసే ఎత్తలేదు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లకు ఆమోదం తెలుపుతున్నామని ముందు ప్రకటించినా, బడ్జెట్‌లో నిర్దిష్టంగా నిధులు కేటాయించలేదు.

ప్రపంచ బ్యాంకు షరతులు, అప్పు చెల్లింపు అంశాలపై స్పష్టత లేదు. గందరగోళం కొనసాగుతున్నది. అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్‌పై నోరు మెదపకుండా కేంద్రం ఇచ్చే అప్పును బలపరుస్తూ మాట్లాడటం విచారకరం. 2014–19లో సింగపూర్, ప్రపంచ బ్యాంకు, విదేశీ సంస్థల అప్పులు, నమూనాలపై చర్చలు సాగాయి. ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఆ అనుభవాల నుండి నేర్చుకోకుండా ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని మరింతగా అప్పుల్లో ముంచటం సరికాదు. తెలుగుదేశం, జనసేన పార్టీలు రాజధాని అప్పు కాదు, గ్రాంట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రజల తరపున ఒత్తిడి చేయాలి. గతంలో గుజరాత్‌లో గిఫ్ట్ సిటీకి వేలాది కోట్ల రూపాయలు ఇచ్చిన కేంద్రం, రాజధాని లేని మన రాష్ట్రానికి నిధులు ఎందుకు ఇవ్వరని నిలదీయాలి. లేని ఎడల రాబోయే నాలుగేళ్లు అప్పులే తప్ప, గ్రాంట్లు రావు. ప్రపంచ బ్యాంకు షరతుల పేరుతో ప్రజలపై భారాలు పడే ప్రమాదం ఉంది. 2014–15 సంవత్సరంలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం 29,966 మంది రైతుల నుండి 34,400 ఎకరాల భూములను రాజధాని కోసం సమీకరించింది. రైతులు, కూలీలు, పేదలు, స్థానిక ప్రజల జీవనోపాధి, భద్రతకు చట్టబద్ధంగా అనేక సంక్షేమ, సహాయ చర్యలను ప్రకటించారు. రైతులకు ఎకరం భూమి తీసుకుని మెట్టకు 1250 చదరపు గజాలు, జరీబు భూములకు 1450 చదరపు గజాల ప్లాట్లు అభివృద్ధి చేసి రెండు సంవత్సరాలలో ఇస్తామని చట్టంలో పేర్కొన్నారు. రాజధాని నిర్మాణంతో భూముల విలువలు పెరిగి రైతులు కోటీశ్వరులు అవుతారని ఆశ పెట్టారు. రాజధాని వాసులకు ఉపాధి, ఉచిత విద్య, వైద్యం, భూమి లేని వారికి పెన్షన్ తదితర ఎన్నో హామీలు ఇచ్చినా, అవి పూర్తి స్థాయిలో టిడిపి ప్రభుత్వ హయాంలోనూ అమలు కాలేదు. దళిత, బలహీన వర్గాల పేదల నుండి ఎసైన్డ్ భూములు తీసుకొని వారికి ఇతరులతో సమానంగా కాకుండా తక్కువ ప్యాకేజీ ప్రకటించి ఆ నాటి ప్రభుత్వమే వివక్షత పాటించింది. వైసిపి ప్రభుత్వం మెరుగైన ప్యాకేజీ, సౌకర్యాలని చెప్పి అధికారం లోకి రాగానే మాట తప్పింది. సక్రమంగా కౌలు చెల్లించలేదు. 4318 మంది పేదలకు పెన్షన్ నిలిపివేసింది. రైతులకు ఇచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయకపోగా, భూములకు విలువ లేకుండా చేసింది. రాజధాని ప్రాంతాన్ని చిట్టడివిలా మార్చింది. గత ఐదేళ్లుగా పెరిగిన కంపను తొలగించడానికే 30 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నదని మంత్రి ప్రకటించారు. చిన్న వ్యాపారాలు మూతపడ్డాయి. కనీసం ఇల్లు అద్దెకు వచ్చే వారు కూడా లేకపోవడంతో రాజధాని వాసులు అన్ని విధాలా నష్టపోయారు. ఇప్పుడైనా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి. మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. రాజధాని నిర్మాణంలో జాప్యం జరిగినందున మరో పది సంవత్సరాల పాటు కౌలు, పెన్షన్ పొడిగించాలి. అసైన్డ్ రైతులకు సమాన ప్యాకేజీ ఇవ్వాలి. ఇప్పటి వరకు అమలు జరగని ఉచిత విద్య, వైద్యం, ఉపాధి కల్పన, ప్రతి గ్రామంలో అన్న క్యాంటీన్లు, రుణ మాఫీ, రాజధాని నిర్మాణంలో స్థానికుల భాగస్వామ్యం తదితర చట్టబద్ధమైన అంశాలను సంపూర్ణంగా అమలు చేయాలి. స్థానికంగా ఇల్లు లేని పేదలకు స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణం చేయాలి. పేదలకు, చిరుద్యోగులకు రద్దు చేసిన పెన్షన్ పునరుద్ధరించాలి. రైతులు, పేదలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి. మిగిలిపోయిన 4181 ఎకరాల భూములను ప్రభుత్వం బలవంతంగా కాకుండా, రైతులతో చర్చలు జరిపి సామరస్యంగా అవసరమైన మేరకు తీసుకోవాలి.

ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేశారు. వైసిపి ప్రభుత్వ విధ్వంసాన్ని వివరంగా తెలిపారు. అయితే భవిష్యత్తులో రాజధాని నిర్మాణం, కేంద్రం నుండి నిధులు, ప్రజా రాజధాని నిర్మాణంపై నమూనా అంశాలు అందులో పేర్కొనలేదు. గత అనుభవాల దృష్ట్యా రాజధాని అమరావతిపై అనిశ్చితి, గందరగోళం ఆస్కారం లేకుండా మళ్లీ మార్పులకు ఆస్కారం లేకుండా చట్టబద్ధంగా, వ్యవస్థీకృతంగా తగు ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు భరోసా కల్పించాలి. నవ నగరాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలు, దీర్ఘకాలిక ప్రణాళికలు ఎలా ఉన్నా, ఐదు సంవత్సరాలలో అమలు చేయగలిగిన ఆచరణాత్మక ప్రణాళికలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగాలి. శాసనసభ, సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణాలను పూర్తిచేయాలి. నిలిచిపోయిన నిర్మాణాలను తక్షణం చేపట్టాలి. అమరావతి లోని 29 గ్రామాల అభివృద్ధితో పాటు క్యాపిటల్ రీజియన్ లోని ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని ప్రాంతాలలో పారిశ్రామిక, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి అమరావతికి రోడ్డు, రైలు, రవాణా మార్గాల ద్వారా అనుసంధానం పెంచాలి. సచివాలయాన్ని, ప్రభుత్వ కార్యాలయాలను పూర్తి స్థాయిలో ప్రజలకు ఉపయోగపడే రీతిలో తీర్చిదిద్దాలి. మరోవైపు రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని రాజధానితో పాటే చేపట్టాలి. సిపిఎం, పలు ప్రజాసంఘాలు, అభ్యుదయ వాదులు భూ సమీకరణ పరిమితులు, లోపాల గురించి ముందు నుండి చెబుతూనే ఉన్నాయి. పదేళ్ల అనుభవం భూ సమీకరణ తీరు, చట్టం వైఫల్యాలను ఎత్తి చూపింది. రాజధానిపై ప్రజల ఆకాంక్షలను పాలక పార్టీల నేతలు దుర్వినియోగం చేశారు. అమరావతి, విశాఖపట్నం ప్రాంతాలలో భూముల కుంభకోణాలు, అవినీతి, అక్రమాలు బట్టబయలు అయ్యాయి. భూములు ఇచ్చిన రైతులు, స్థానిక పేదలకు, రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలే తప్ప, నేతలకు కాదు. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని అప్పులు, విదేశీ సంస్థలు, కార్పొరేట్ నమూనాలు, భూముల అమ్మకాలపై ఆధారపడకుండా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు సాధించాలి. అక్రమాలకు ఆస్కారం లేకుండా అమరావతి నిర్మాణాలను పూర్తి చేయాలి. అమరావతి రైతులు, పేదలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయాలి. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి.

## తీర్పు వాయిస్

# స్థలం లేదా ఇల్లు కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

ముందుగా బ్రోకర్స్ చేసే మోసాలు:

1) బ్రోకర్స్ స్థలం కొనేటప్పుడు తప్పుడు వివరాలు ఇస్తారు. 100% వాళ్ళ మాటలు నమ్మవద్దు.

2) 2% బ్రోకర్ కమీషన్ తీసుకుంటారు. బేరం మాట్లాడేటప్పుడు ఎక్కువ బ్రోకర్స్ వస్తారు. మనలని రెచ్చగొట్టి ఎక్కువ రేట్ కి కొనే విధముగా చేస్తారు.

3) నిజ యజమానిని తీసుకురాకుండా నకిలీ వాళ్ళని తీసుకొచ్చి బేరం చేస్తారు.

4) ఆస్తి ఎవరి పేరు మీద ఉందో తెలుసుకోవాలి అంటే రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో ఈసీ (ఎంకంబరెన్స్ సర్టిఫికెట్)తెస్తే తెలుస్తుంది. ఈసీకీ రూ.300 రూపాయలు వరకూ ఖర్చు అవుతుంది

5) కొనే ముందు ఒరిజినల్ సేల్ డీడ్ (ఒరిజినల్ డాక్యుమెంట్)లో ఉండే యజమాని ఫోటో చూడండి. అన్ని లింక్స్ డాక్యుమెంట్స్ హిస్టరీ చూడాలి.

6) ఎట్టి పరిస్థితుల్లో సేల్ అగ్రిమెంట్ మినిమం 3నెలలు ఉండేలా చూడండి. మీ దగ్గర డబ్బు ఉన్నా 3నెలలకు తక్కువకు అగ్రిమెంట్ చెయ్యవద్దు. ఈరోజు ఏమి జరుగుతుందో తెలియదు. అగ్రిమెంట్ అమౌంట్ 5–10% కన్నా ఎక్కువ ఇవ్వవద్దు. ఒకవేళ అగ్రిమెంట్ రద్దు అయితే అగ్రిమెంట్ అమౌంట్ తిరిగి ఇవ్వకుండా బాగా తిప్పుకుంటారు.

7) మీ సొంత మనుషులు, మీ స్నేహితులు చెప్పే మాటలు నమ్మవద్దు. వాళ్ళు కమిషన్ కోసం కక్కుర్తి పడతారు.

8.) ఏ,బీ బ్రోకర్లు ఉన్నారు అనుకుందాం. ఎ బ్రోకర్ మీకు తెలుసు, అతను బి బ్రోకర్ దగ్గరకి బేరం కోసం తీసుకొని వెళ్తాడు. యజమాని బి బ్రోకర్ కి అగ్రిమెంట్ చేసాడు అని అబద్ధం చెపుతారు. స్థలం రేట్ రూ. లక్ష రూపాయలు అనుకుందాం, స్థలం యజమానికి తో ఈ బ్రోకర్లు 1 లక్ష రూపాయల కన్నా ఎక్కువ వస్తే మేము తీసుకుంటాము అని బేరం కుదుర్చుకొంటారు. అప్పుడు బి బ్రోకర్ 1,10,000 కి కొనే వారి దగ్గర బేరం చేసుకుంటాడు.

9) ఎట్టి పరిస్థితుల్లో బేరం మాట్లాడేటప్పుడు నిజమైన యజమానితోనే మాట్లాడండి. ఈ బ్రోకర్లు యజమాని బిజీ గా ఉన్నాడు, వేరే దేశాలలో ఉన్నాడు అని అబద్దాలు చెపుతారు. కనీసం వీడియో కాల్ ఐలో ఐనా మాట్లాడండి. యజమాని ఏదయినా ఐ.డి.ప్రూఫ్ చూపించమనాలి.

10) మీరు కొనే స్థలం , వాటి డాకుమెంట్స్ అడ్రస్సులు నిజమో కాదో తెలుసుకోండి. ఎక్కడో ఉన్న స్థలం డాకుమెంట్స్ తో మంచి ఏరియా లో ఉన్న స్థలం చూపించి మోసం చేస్తారు. మీరు అనుకున్న స్థలం ఒరిజినల్ స్థలాలు వేరువేరుగా ఉంటాయి.

11) ఒరిజినల్ గా స్థలం సైజు , దస్తావేజులలో స్థలం సైజు లలో తేడాలు ఉండవచ్చు. జాగ్రత్తగా పరిశీలించాలి.

**స్తలం లేదా ఇల్లు కొనేటప్పుడు కావలసిన పత్రాలు (డాక్యుమెంట్లు) :**

1) అసలు యజమాని క్రియా దస్తావేజు ఒరిజినల్ (సేల్ డీడ్ డాక్యుమెంట్ ఒరిజిన్) జాగ్రత్తగా పరిశీలించాలి

2) లింక్ డాక్యుమెంట్లు సరిచూసుకోవాలి.

3) అన్ని డాకుమెంట్స్ ల లో కొనేవారు, అమ్మేవారు ఒక్కరు కాకపోతే అమ్మేవారి ఫ్యామిటీ ట్రీ సర్టిఫికెట్ (తండ్రి చనిపోతే పిల్లలు స్థలం అమ్మితే లేదా వారసత్వముగా వచ్చే ఆస్తి అయిన పక్షంలో)

4) దస్తావేజులు ముందు పేజీలో లో ఏదయినా కోర్ట్ సీలు లేదా సంతకం ఉంటే సదరు ఆస్థి మీద కోర్టు కేసు ఉన్నది అని అర్థంచేసుకోవాలి

5) ఈసీ–అన్‌కంబరెన్స్ సర్టికెట్ (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్)

6) మదర్ డీడ్ సర్టిఫికేట్

7) వ్యవసాయ భూమి అయిన పక్షంలో ఆర్టీస్ సర్టిఫికెట్ – రికార్డు



ఆఫ్ రైట్స్, టెనన్సీ మరియు క్రాప్స్

8) సర్వే స్కెచ్

9) లే అవుట్ అప్రూవల్

10) వ్యవసాయ భూమి అయితే ఖాతా సర్టికెట్

11) లాండ్ కన్వర్షన్ సర్టికెట్ కన్వర్షన్ (అగ్రికల్చరల్ టు నాన్ అగ్రికల్చరల్ మరియు ల్యాండ్ కన్వర్సేషన్)

12) ఆస్తీ పన్ను సర్టిఫికెట్

13) ఎస్సీ, ఎస్టీ సోదరులకు ప్రభుత్వం ఉచితముగా ఇచ్చిన స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు చెల్లనేరవు. అటువంటి స్థలాలు కొన్న మళ్ళీ వారికే వెళ్తాయి, రిజిస్ట్రేషన్ చెల్లదు.

14) పేద వారికి ప్రభుత్వం ఉచితముగా స్థలాలు ఇచ్చినది, అటువంటి స్థలాలు , అసైన్డ్ భూములు కొనకూడదు.

15) మనతో మంచిగా నటిస్తూ మనం అనుకునే మాటలని బ్రోకర్లు కు చెప్తూ కమిషన్ తీసుకుంటారు. వాళ్ళతో జాగ్రత్త.

16) ఆస్తీ తాలూకు దస్తావేజులు ఎట్టి పరిస్థితులలో ఎవరికి ఇవ్వకూడదు. ఆ నకళ్లు ఇతరుల దగ్గర ఉండటం వల్ల మనకి హాని అవకాశం ఎక్కువ.

17) ఇల్లు కట్టి ఉంటే బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ ఉండాలి.

18) అగ్రిమెంట్ రోజు, రిజిస్ట్రేషన్ ముందు రోజు ఈసీ తీయండి. కొంత మంది వేరే వాళ్ళకి అమ్మి మన దగ్గర అగ్రిమెంట్ వేస్తారు. ఈసీలో స్థల యజమాని ఎవరో , ఎప్పుడు కొన్నారు, ఎవరి దగ్గర కొన్నారు ఉంటాయి.

19) ఆ ల్యాండ్ పైన ఎమైనా విద్యుత్ లైన్లు ఉన్నాయా, ల్యాండ్ క్రింద ఎమైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఉన్నయా, టౌన్ ప్లానింగ్ రికార్డులు నందు సదరు స్థలం చెరువులు, పార్కు లు, లేదా ఏదైనా ప్రజా ప్రయోజనాల నిమిత్తం ప్రభుత్వం మార్క్ చేసి ఉంటే సదరు స్థలాలు కోనకూడదు.

20) ఇప్పుడు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ ఉన్నది. 15 సంవత్సరాలు క్రితం ఆన్లైన్ పద్ధతి లేదు. అప్పట్లో లో ఒకే ఆస్తిని న ఎక్కువ మంది పేరుతో రిజిస్టర్ చేసి మోసం చేసేవారు.

బ్యాంక్‌లోన్ తీసుకొనే అప్పుడు వాళ్ళు చేసే మోసాలు

1) ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రోకర్ లేదా యజమాని సూచించిన బ్యాంక్ లో అప్పు తీసుకోవద్దు. వాళ్ళు బ్యాంక్ వాళ్ళకు కమిషన్ ఇచ్చి వాళ్ళకి అనుకూలంగా మార్చుకునే అవకాశం ఉన్నది.

2) బ్యాంక్ లోన్ రావాలి అంటే పైన చెప్పిన డాక్యుమెంట్లు తప్పనిసరిగా ఉండాలి. అవి లేకుండా బ్యాంక్ లోన్ రాదు.

3) బ్యాంక్ లోను దస్తావేజులలో చూపిన ఆస్తీ ప్రభుత్వ రిజిస్ట్రేన్ విలువకు 70% నుంచి 80% వరకు ఇస్తారు .ప్రభుత్వ రిజిస్ట్రేన్ విలువ రూ 5 లక్షల రూపాయలు అనుకోంటే. అసలు మార్కెట్ విలువ 30 లక్షల రూపాయలు అనుకోంటే మీకు బ్యాంక్ లోన్ 15 లక్షల రూపాయలు కావాలి అనుకోంటే. అప్పుడు మీరురిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లో 20 లక్షల రూపాయలు చూపించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మీకు 20 లక్షలలో లో 75% అంటే 15 లక్షలు బ్యాంక్ లోన్ వస్తోంది.

4) మీరు 20 లక్షలు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో చూపిస్తే మీకు రిజిస్ట్రేషన్ చార్జ్‌పెరుగుతాయి. స్థల యజమానికి టాక్స్ పడుతుంది. ఇండెక్స్ బేస్డ్ టాక్స్ యజమాని ప్రభుత్వానికి కట్టాలి. అందువల్ల యజమాని ఒప్పుకోడు.

5) బ్యాంక్ లోన్ ఇచ్చేటప్పుడు ప్రాసెసింగ్ ఫీ ఉంటుంది మినిమం 10,000. 1.5% లోన్ అమౌంట్‌లో ఇన్సూరెన్స్‌తీసుకోవాలి. కొన్ని బ్యాంక్స్ (డిఎఫ్ఎల్ 5% కన్నా ఎక్కువ ఇన్సూరెన్స్ చార్జ్ చేస్తాయి. మనకి తెలియకుండా ఎనబెల్ చేస్తారు. తాకట్టు రిజిస్ట్రేషన్ బదులు 0.3% వాల్యూలో రెవెన్యూ స్టాంప్ మీద లోన్ అగ్రిమెంట్ వేస్తే సరిపోతుంది.

6) రిజిస్ట్రేషన్ అప్పుడు బ్యాంక్ ఏజెంట్ వచ్చి చెక్ యజమానికి ఇచ్చి, అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొనిపోతారు. అందువల్ల వాటి జిరాక్స్ తీసుకోండి.

7) పైన చెప్పిన ప్రాసెస్ బ్యాంక్‌లో చేసేది. అవి అవసరం లేదు మేము లోన్ ఇప్పిస్తాము, సేల్ అగ్రిమెంట్ వేసుకొండి అని బ్యాంక్స్ చెపుతాను. 1వారంలో లోన్ ప్రాసెస్ కంప్లీట్ అవుతుంది అని చెపుతారు. అగ్రిమెంట్ వేసుకొని వెళ్లిన తరువాత చుక్కలు చూపిస్తారు.

8) బ్యాంక్ లోన్ ప్రాసెస్ మినిమం 20 రోజులు పడుతుంది. బ్యాంక్ వారు చెప్పే మాటలు నమ్మి సేల్ అగ్రిమెంట్ తక్కువ రోజుల్లో వేసుకోవద్దు. మినిమం 3 నెలలు అగ్రిమెంట్‌కు సమయం తీసుకోవాలి.

9) పర్సనల్ లోన్ తీసుకుంటే ప్రాసెసింగ్ ఫీ ఉంటుంది ఇన్సూరెన్స్ ఆప్షనల్ ముందే ఇన్సూరెన్స్ వద్దు అని చెప్పాలి.

చఆస్తిని ఎలా రిజిస్ట్రేషన్ చేయించాలి?

అవసరమైన పత్రాల జాబితా:

1) రెండు పార్టీల పాస్‌పోర్ట్-పరిమాణ ఫోటో – కొనుగోలుదారు మరియు విక్రేత.

2) ఫోటో గుర్తింపు (ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్, ఆధార్ కార్డు).


3) అసలు పాత అమ్మకపు దస్తావేజు యొక్క ధృవీకరించబడిన కాపీ.

4) తాజా ఆస్తి రిజిస్టర్ కార్డు యొక్క కాపీ (నగర సర్వే విభాగం నుండి).

5) మున్సిపల్ టాక్స్ బిల్లు కాపీ.

కొనుగోలుదారు మరియు విక్రేత, ఇద్దరు సాక్షులతో పాటు, ఆస్తి ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి లావాదేవీని నమోదు చేసుకోవాలి.

# సరైన ఎంపిక



రామాపురం ప్రాథమిక పాఠశాలలో రాము, సోములు 5వ తరగతి చదువుతున్నారు. వారిద్దరూ కూడా చురుకైన విద్యార్థులే. అన్నింటిలో వారిద్దరూ స్నేహపూర్వక పోటీ పడేవారు. కొద్దో గొప్పో రాము కొన్నింటిలో ముందు ఉండే వాడు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల పోటీలు, ఆటల పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా వచ్చిన గ్రామ సర్పంచ్ గారి చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్నారు. ఆ పోటీలలో కూడా రాము సోములిద్దరూ కొన్ని బహుమతులు గెల్చుకున్నారు. చిట్ట చివరగా ఈ సంవత్సరపు మేటి విద్యార్థికి బహుమతి ప్రదానం జరగవలసి ఉంది. సహజంగా ఎక్కువ మంది విద్యార్థులనోట రాము.. రాము..రాము అని కేకలు వినిపించ సాగాయి. అందరూ కూడా రాము కి ముందుగానే కృతజ్ఞతలు తెలుపుతూ ఉండగా, ప్రధానోపాధ్యాయులు.. ఈ సంవత్సరం మేటి విద్యార్థి సోము అని ప్రకటించారు. ఆ ప్రాంగణం అంతా నిశ్శబ్దంగా మారింది. అన్నింటిలో ప్రథమం గా నిలిచే రామును కాకుండా సోముకు ఎలా ఇచ్చారని ఆలోచింపసాగారు. వారి ఆలోచనలకు సమాధానంగా ప్రధానోపాధ్యాయులు సమాధానం ఇస్తూ' నేను ఈ పాఠశాలలో బాధ్యతలు చేపట్టి సుమారు ఒకసంవత్సరము కావస్తుంది. నేను వచ్చినప్పటి నుండి వాళ్ళిద్దరిని చూస్తున్నాను. వారిద్దరూ కూడా అన్నింట్లో సరి సమానులే కానీ, సోము మాత్రం పాఠశాలను తనదిగా భావించి, ఏ రోజు కూడా నేను గాని, సహొపాధ్యాయులు కానీ చెప్పకపోయినా ముందుగానే పాఠశాలకు వచ్చి, ఈ పాఠశాల ప్రాంగణమంతా చెత్తాచెదారం లేకుండా ఆకులను, చిత్తుకాగితాలను ఏరి ఒక దగ్గర పోగు చేసి వాటికి నిప్పంటించేవాడు. ఇదే కాకుండా పాఠశాలలో ఉన్న మొక్కలకు నీరు పోసి, పాది కట్టి వాటిని సంరక్షించే బాధ్యత కూడా చూసుకునేవాడు. సెలవు దినాల్లో కూడా ప్రత్యేకంగా వచ్చి ఈ పని చేసేవాడు. నేను కూడా సెలవు దినాల్లో పాఠశాలకు పని మీద వచ్చినప్పుడు వాడు చేసే పని నేను చూసేవాడిని. ఈరోజు పాఠశాల ఈ విధంగా ఉండడా నికి కారణం సోమునే. వాడికి చదువుతోపాటు సామాజిక బాధ్యత కూడా ఉందని గ్రహించాను. అందుకే సోముని ఈ సంవత్సరము మేటి విద్యార్థి అని ప్రకటించి ఇంకా. ఏదో చెబుతూ ఉండగా, సభా ప్రాంగణం చప్పట్లతో మార్మోగిపోయింది. గ్రామ సర్పంచ్ కూడా ప్రధానోపాధ్యాయునితో సరైన ఎంపికచేశారంటూ, కితాబు ఇస్తూ సోముకి బహుమతి తో పాటు కొంత నగదు ను కూడా ఇచ్చి ప్రోత్సహించారు. సోము అందరికీ కృతజ్ఞతలు తెలియజేశాడు.

విశ్వ వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
శనివారం/ ఆగస్టు/17/2024
04
www.viswamvoice.com

## కార్పొరేషన్ నిధులతో పారిశుద్ధ్య కార్మికులకు
# బకాయి వేతనాలు చెల్లించాలి

**కాకినాడ అభివృద్ధి సమావేశాల్లో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై స్పందించండి :సమ్మె కాల వేతనాల అమలు చేయాలి**




**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కాకినాడ కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరిగింది. ఈ నిరసన ధర్నాకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కాకినాడ స్పెషల్ సానిటేషన్ వర్కర్స్, టాయిలెట్ వర్కర్స్, మరియు జనవరిలో అదనంగా తీసుకున్న నూతన సిబ్బందికి ఆరు నెలలుగా బకాయి వేతనాలు చెల్లించడం లేదని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించడంలో అధికారుల అలసత్వం వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలపాటు సకాలంలో జీతాలు మంజూరు చేయకపోతే కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, కుటుంబ పోషణ ఆహార నిమిత్తం గడపడం అతి కష్టంగా ఉందని , ఆప్కాస్ కార్మికులకు రాష్ట్ర అంతటా జీతాలు మంజూరు అయినా కాకినాడలో ఇంకా జీతాలు మంజూరు కాలేదని ఆయన అన్నారు. ఇది కేవలం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా జీతాలు ఆలస్యం అవుతుందని ఆయన అన్నారు. కాకినాడ అభివృద్ధి సమావేశాలు నిర్వహించడంలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై స్పందించాలని,గత ప్రభుత్వంలో జనవరి నెలలో సమ్మె జరిగిందని. సమ్మె చేసిన రోజులకు బదులు ఆదివారాలను పని చేయాలని మున్సిపల్ అధికారులు కోరగా ఆదివారం పనిచేసిన ఇప్పటికీ సమ్మె కాల వేతనాలు మంజూరు కాలేదని తక్షణమే మంజూరు చేయాలని, పండగ సెలవులు కాకినాడ కార్పొరేషన్ లో పారిశుద్ధ్య కార్మికులకు పూర్తిస్థాయిలో అమలు చేయాలని, నైట్ శానిటేషన్ కార్మికులకు తొట్టి రిక్షాలు రిపేరు చేయించి కొత్త రిక్షాలు మంజూరు చేయాలని, గ్లౌజులు మంజూరు చేయాలని, తదితర డిమాండ్ల సాధనకై కాకినాడ కార్పొరేషన్ వద్ద ధర్నా నిర్వహించామని ప్రసాద్ అన్నారు. ఈ అనంతరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృధ్వి చరణ్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తుప్పాకుల లక్ష్మీనారాయణ, బంగారు రాజేష్, సింగంపల్లి రమణ, కొలు సత్యనారాయణ, మణికంఠ, జనిపల్లి అప్పన్న, దుర్గ, ముద్దాడ కృష్ణ, రామకృష్ణ, కాకినాడ స్పెషల్, టాయిలెట్ వర్కర్స్, ఆప్కాస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు .

# వేగుళ్ళ నాయకత్వంలో పనిచేస్తాం

**అభివృద్ధి కోసమే టిడిపిలో చేరాం.... వైసిపి విడి టిడిపిలో వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లు చేరిక**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు నాయకత్వం లో పనిచేసేందుకు తాము వైసిపి కి రాజీనామా చేసి టిడిపి లో చేరినట్లు మండపేట పురపాలక సంఘం వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు,కౌన్సిలర్ లు చిట్టూరి సతీష్, మలసాని సీతా మహాలక్ష్మి లు పేర్కొన్నారు. వైసిపి కి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, కౌన్సిలర్ చుట్టూరి సతీష్, మలసాని సీతా మహాలక్ష్మి లు వైసిపి నీ వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ మేరకు మండపేట తెలుగుదేశం పార్టీలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు. వీరితో పాటు ఆయా వార్డులకు చెందిన మరికొంత మంది వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారంతా ఎమ్మెల్యే వేగుళ్ళ, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ లకు దుశ్శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం గణేశ్వరరావు, సీతా మహాలక్ష్మి, సతీష్ లు మాట్లాడుతూ తమ వైసిపి ప్రభుత్వం పింఛను వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకుంటే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నెలలోనే వృద్ధులకు వెయ్యి పెంచడంతో పాటు వికలాంగులకు ఆరు వేలు చేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం లో ఆశించిన అభివృద్ధి జరగక పోవడంతోనే టీడీపీ లో చేరినట్లు తెలిపారు. తమను గెలిపించిన వార్డు ప్రజలకు వార్డుల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇకపై తాము ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ల నాయకత్వాన్ని బలపరుస్తూ పని చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో కాలా రామకృష్ణ, కౌన్సిలర్ సీతామహాలక్ష్మి భర్త మలసాని అప్పన్న, పిల్లి గంగరాజు, కుక్కల నాగబాబు లు వున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, వాదా ప్రసాదరావు, కొవ్వాడ అప్పన్నబాబు, గడి రాంబాబు, కుక్కల రామారావు, యరగతపు బాబ్జి, పలివెల వెంకన్న, నామాల చంద్రరావు, వాకచర్ల గుప్తా, గారపాటి హరికృష్ణ, చుండ్రు అగస్త్యరాజు, పాలచర్ల బ్రహ్మాజి, యరమాటి సత్యనారాయణ, బోళ్ళ అమ్మిరాజు, వేగుళ్ళ సతీష్, నిడదవోలు శ్రీనివాస్, శిరంగి ఈశ్వరరావు, సాధనాల చక్రపాణి, తదితర్లు పాల్గొన్నారు.

# సకాలంలో పరిష్కారం చూపాలి

**"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ", "డయల్ యువర్ కమిషనర్"**
**నిర్వహించిన కమిషనర్ భావన ఐఏఎస్**




**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వచ్చిన ప్రతి ఒక్క సమస్యనూ సత్వరమే పరిష్కరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని, అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను కమిషనర్ నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, యూపీఏ విభాగాలకు సంబంధించి 18 మంది ఫోన్ ద్వారా సమస్యలు విన్నవించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ భావన అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో భాగంగా నరపాలక సంస్థ కార్యాలయంలో నేరుగా ప్రజల నుంచి కమిషనర్ వినతులు స్వీకరించారు. ఫ్రెండ్స్ కాలనీ పార్కులో వాకర్స్‌కు అనువైన సౌకర్యాలు కల్పించాలని కొందరు, వైఎస్సార్ ఫ్లై ఓవర్ కింద ఆకతాయిల ఆగడాలు.. ఇలా వివిధ అంశాలపై వినతులు కమిషనర్‌కు అందాయి. ప్రజలు ఇచ్చిన వినతులను స్వయంగా తీసుకొని వాటి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దరఖాస్తుకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. పరిష్కారమైన సమస్యలకు సంబంధించి సంబంధిత దరఖాస్తుదారునికి సమాచారం కూడా ఇవ్వాలన్నారు . ఆయా దరఖాస్తుల ప్రగతిపై ప్రతివారం సమీక్షిస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఈఈ మాధవి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, డీసీపీ హరిదాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, పలువురు డీఈ లు,ఏఈలు, సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ హాస్పిటల్ వ్యవస్థని
# భ్రష్టు పట్టించిన వైసిపి

**కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శభాష్**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈఎస్ఐ హాస్పిటల్ వ్యవస్థని గత ఐదేళ్లలో వైసీపీ భ్రష్టు పట్టించిందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు. ఈఎస్ఐ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న 100పడకల హాస్పిటల్ భవనాన్ని, ల్యాబ్స్, డయోగ్నస్టిక్,సెంటర్లని మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈఎస్ఐ హాస్పిటల్ వ్యవస్థని గత ఐదేళ్లలో వైసీపీ భ్రష్టు పట్టించిందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు. ఈఎస్ఐ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న 100పడకల హాస్పిటల్ భవనాన్ని, ల్యాబ్స్, డయోగ్నస్టిక్,సెంటర్లని మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి , ధనుంజయ రెడ్డి కనుసన్నల్లో గత ప్రభుత్వంలో మొత్తం వ్యవస్థను నడిపించారని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపణలు చేశారు. గత ఐదేళ్లలో ఈఎస్ఐ హాస్పిటల్స్ జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతుందని హెచ్చరించారు. దళారీ వ్యవస్థ కారణంగా భారీ స్థాయిలో కుంభకోణాలు జరిగాయని విమర్శలు చేశారు. వైఎస్సార్ బీమాలో జరిగిన అవినీతిపైన విచారణ జరిపిస్తామని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ నాయకుల మీద కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని మంత్రి వాసంశెట్టి సుభాష్ గుర్తుచేశారు. చంద్రబాబుతో సహా అందరూ కడిగిన ముత్యం లాగా బయటకు వచ్చారని చెప్పారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తను చేసిన అవినీతి ఎక్కడ బయటపడుతుందో అని భయపడి అసెంబ్లీకి రావడం లేదని అన్నారు. జగన్‌కి ఆ 10 స్థానాలు కూడా ఉండవని తేల్చిచెప్పారు. చివరికి ఆ పార్టీలో మిగిలేది జగన్ ఒక్కడేనని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శలు చేశారు.

## ఎస్సీ వర్గీకరణ
# రాజ్యాంగం విరుద్ధం

**వర్గీకరణ వ్యతిరేక పోరాట**
**సమితి ఆధ్వర్యంలో అర్ధనగ్న ర్యాలీ ప్రదర్శన**
**21న భారత బంద్‌కు పిలుపు**




**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగం విరుద్ధని నిరసన వ్యక్తం చేస్తూ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన,ర్యాలీ నిర్వహించారు.ఆదివారం రాజమండ్రి రూరల్ మండలం పరిధిలోని హుకుంపేట,జైహింద్ నగర్,కోనేరు పేట మోరంపూడి,పిడింగొయ్యి మాల యువకులు అత్యధికంగాపాల్గొని మోరంపూడి జంక్షన్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నిరసన ర్యాలీ చేసి మానవహారంగా ఏర్పడి అర్ధనగ్న ప్రదర్శన చేశారు .ఈ సందర్భంగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి"నాయకులు ఇసుకపట్ల రాంబాబు తాళ్లూరి విజయ్ కుమార్,నక్కా వెంకటరత్నం, మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాపాడుకోవలసిన బాధ్యత ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించి ప్రజా పోరాటం చేయవలసిన బాధ్యత ప్రతి మాల సోదరుడిపై ఉందని అన్నారు. ఆగస్టు 1 సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ , క్రిమిలేయర్ పై తీర్పును దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు?నేపథ్యంలో 21న ప్రకటించిన భారత్ బంద్ కు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మద్దతు చేస్తుందని తెలిపారు. అలాగే మండల వివిపిఎస్ నాయకులు సుందరపల్లి అనిల్,నక్కా విజయ్ కుమార్ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యక్రమములో భాగంగా రూరల్ మండలంలోని ప్రతి మాల పల్లెకు వెళ్లి అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి వారికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంపై చైతన్యం తీసుకొస్తామని తెలిపారు . నాయకులు ఆరే చిన్ని మాట్లాడుతూ వర్గీకరణ చేసి మాలల్ని మాదిగల మధ్య చిచ్చు పెట్టారని పేర్కొన్నారు.రాజకీయ లబ్ధి కోసం మాలో మేము కొట్టుకునే లాగా చేసి ఈ ఓటు బ్యాంకు రాజకీయాలు అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాజ్యాంగ వ్యతిరేక వర్గీకరణను ఖండిస్తూ "ఐక్యత ముద్దు వర్గీకరణ వద్దు" అనే నినాదాన్ని ప్రతి మాల పల్లెలోకి తీసుకువెళ్తామని అన్నారు.ఈకార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు చీరా రాజు,రత్నకుమార్ సిరంగి,మద్దెల రమణ, గెడ్డం ప్రభుదాస్,గెడ్డం ప్రసాద్,అల్లంపల్లి శ్రీనివాస్, మల్లవరపు అన్వేష్,దండంగి రామకృష్ణ, మద్ద దుర్గారావు, కోణాల లాజరు, దాకే శ్రీనివాస్,మోహన్ మూడు గ్రామాల యువత, మోరంపూడి యువత అత్యధికంగా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం
# ప్రత్యేక చర్యలు

**బిడ్డగా... సోదరుడిగా బాధ్యత తీసుకుంటా.. మార్పు మన ఇంటి నుంచే మొదలు కావాలి**
**రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళల రక్షణకు తమ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు) హామీ ఇచ్చారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలుగు మహిళలు ఎమ్మెల్యే వాసులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వారి ఆప్యాయత అనురాగాలు, వాత్సల్యానికి సంతోషించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ మహిళలు అర్ధరాత్రి స్వేచ్ఛగా రోడ్డుమీద తిరగగలిగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని మహాత్మా గాంధీ చెప్పారని, దురదృష్టవశాత్తు కోల్కతాలో జరిగిన వైద్యురాలిపై హత్యాచారఘటన చాలా బాధకలిగించిందని ఆవేదన వ్యక్తంచేశారు.కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో వంటి కార్యక్రమాలు చేపడుతున్నా కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యాఖ్యానించారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో మహిళల పట్ల గౌరవం లేకుండా పలువురు మంత్రులు, నాయకులు ప్రవర్తించారని గుర్తు చేశారు. తమ కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళల రక్షణకు కట్టుబడి ఉందన్నారు. మార్పు మన ఇంటి నుంచే మొదలుకావాలని కోరారు. ప్రతి మహిళలో తల్లిని.. చెల్లిని.. అక్కను చూడాలని కోరారు. దీని కోసం రాజమండ్రి నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇంట్లో మీ పిల్లలకు మహిళలను గౌరవించడం నేర్పాలని తలిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. తనవంతుగా మహిళల రక్షణకు తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. టీడీపీ పార్లమెంటు మహిళా కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మహిళలకు భద్రత రక్షణ, గౌరవం పెరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో మహిళలు ఎంతో ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు కోసూరి చండీప్రియ, ద్వారా పార్వతి సుందరి, కప్పల వెలుగు కుమారి, తురకల నిర్మల, బోను ఈశ్వరి, మీసాల నాగమణి, అస్సరి, దొంగ నాగమణి, కర్ణం లక్ష్మీ నాయుడు, శ్రీలత, కోన సత్య, మోతా నాగమణి, లలిత, బూరా కల్పన, తుళ్లి పద్మ, మేరీ మాత, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## డాక్టర్ మౌనితపై అత్యాచారం చేసి
# హత్య చేసిన దోషులను ఉరితీయాలి

***సామాజిక కార్యకర్త రుక్కు సయ్యద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ***
***మహిళలపై అగయిత్యాలు పెరిగిపోతున్నాయి..చట్టాలు ఇంకా తీవ్రంగా ఉండాలి***
***పద్మావతి,రుక్కు సయ్యద్,అంగాడి సత్యప్రియ***




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** కోల్ కత్తాలో డాక్టర్ మౌమిత ఘటనపై దోషులను తక్షణం ఉరిశిక్ష విధించాలని కోరుతూ సామాజిక కార్యకర్త రుక్కు సయ్యద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.ఆదివారం రాత్రి రాజమండ్రి పుష్కర్ ఘాట్ వద్ద ప్రముఖ న్యాయవాది పద్మావతి భావరాజు, ప్రముఖ న్యాయవాది వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ నాయకురాలు అంగాడి సత్యప్రియ, బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అధికార లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణం దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కోల్ కత్తాలో డాక్టర్ మౌమిత పై జరిగిన అత్యాచారం, హత్యను యావత్ దేశమంతా తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు. ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు కలిగి ఒక డాక్టర్ గా సమాజానికి ఎంతో విలువైన సేవలు అందించాల్సిన మౌమిత జీవితం ఈ విధంగా ముగిసిపోవడం చాలా బాధాకరం హృదయ విధాయకరమన్నారు. ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షంచాలని, వెంటనే దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించి,ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు, విద్యార్థులు, మార్గాన్ని సుశీల, మహాలక్ష్మి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోర్స గణపతికి జ్యోతుల
# రూ. 5,000 విరాళం



**శంఖవరం, విశ్వం న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలం గోర్సలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ప్రారంభోత్సవాన్ని ఆదివారం ఉదయం 8.30 గంటలకు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవానికి పూర్వపు ఉభయ గోదావరి ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసుకు శాలువాను కప్పి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా పౌర సత్కారం చేసారు. ఈ కార్యక్రమం అనంతరం ఈ రోజు నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమానికి రూ: 5000 లను తన వంతు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు జ్యోతుల శ్రీనివాసు భక్తితో సమర్పించినట్టు ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం నాయకులు, సర్పంచ్ రొంగల వీరబాబు, ఉప సర్పంచ్ గంధం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పెదిరెడ్ల నాగేశ్వరరావు, ఉలవల శ్రీనివాసు, పాటంశెట్టి చిన్న బాబు, పెదిరెడ్ల దొరబాబు, శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కమిటీ సభ్యులు పెదిరెడ్ల ఈశ్వరరావు, పెదిరెడ్ల వెంకటేశ్వరరావు, పెదిరెడ్ల నాగేశ్వరరావు, పెదిరెడ్ల బాల, మద్దాల స్వామి, మద్దాల వీరబాబు, మద్దాల నరేంద్ర, మద్దాల దొరబాబు, తాటికాయల వీరబాబు, గంధం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇండిగిమెల్లి సతీష్ ఆర్థిక సహకారంతో
# ఉచిత కళ్లజోళ్ల పంపిణీ




**సీతానగరం విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి అరుంధతి పేటకు చెందిన ఇండిగిమెల్లి సతీష్ ఆర్థిక సహాయంతో ఇటీవల కాలంలో జరిగిన కంటి వైద్య నిపుణులచే పరీక్షింపబడిన 50 మందికి కళ్ళజోళ్ళు ఉచితంగా ఇండిగి మెల్లి సతీష్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొంచా చంద్రభాస్కరరావు, దుద్దుపూడి వెంకట రామకృష్ణ, వాకాటి సత్యనారాయణ, ఇంటికిగిమెల్లి శ్రీనివాసరావు, ముప్పిడి ప్రభాకర్ రావు, బొబ్బిలి రాజేష్, కొక్కిరిపాటి వెంకటకృష్ణ, ధారా నాగు, ముప్పిడి నాగరాజు, బొబ్బిలి వెంకటేష్, ఇంటిగిమెల్లి బాలాజీ, అరుంధతి పేట యూత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపికి రాంరాం



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వైయస్సార్సీపి పార్టీకి చెందిన మండపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరావు, రెండవ వార్డు కౌన్సిలర్ చిట్టూరి సతీష్ , 12 వ వార్డు కౌన్సిలర్ మలసాని సీతామహాలక్ష్మి..వీరు మండపేట టిడిపి కార్యాలయంల ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అయ్యారు. వీరికి ఎమ్మెల్యే వేగుళ్ల తమ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.


## ఎంపిఎస్ స్కూల్లో
# రాఖీ పౌర్ణమిపండుగ వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాఖీపౌర్ణమి సందర్భంగా మండపట పబ్లిక్ స్కూల్ జూనియర్ కాలేజ్ ఆవరణలో రక్షాబంధనం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండపట పబ్లిక్ స్కూల్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ వల్లూరి చిన్నారావు మాట్లాడుతూ సోదర సోదరీమణుల అనుబంధం ఈనాటిది కాదని, పూర్వకాలం నుండి కొనసాగుతున్న సాంప్రదాయమని, రక్తసంబంధం ఉంటేనే సోదర భావం కాదని మంచి మనసుతో అనుబంధాన్ని పంచే ప్రతి ఒక్కరి భావం సోదరభావం అని, ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్క ఆడపిల్లకి బాధ్యత కలిగిన ప్రతీ పౌరుడు రక్షణగా నిలిచి ఉండాలని అన్నారు. అదేవిధంగా స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ కాలేజ్ ప్రిన్సిపాల్ సాయి గంగాధర్ విద్యార్థులందరికీ రాఖీలు కట్టించి రక్షాబంధన్ గొప్పతనం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగింటి ఆడపడుచులకు
# పెద్దన్న"తెలుగుదేశం పార్టీ'

**సోదర సోదరీమణుల అనురాగమే మాకు రక్షాబంధనం.. కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"**





**కరప విశ్వంవాయిస్ న్యూస్** అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల ప్రేమ అనురాగం, అప్యాయతకు ప్రతీకగా జరుపుకునే పండుగ రాఖీ అని, తెలుగింటి ఆడపడుచులకు పెద్దన్న "తెలుగుదేశం పార్టీ" అని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు.సోమవారం రాఖీ పూర్ణిమ పురస్కరించుకుని రక్షా బంధన్ వేడుకలను పిల్లి దంపతులు ఘనంగా నిర్వహించారు.తొలుత కరప మండలంలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన రక్షాబంధన్ వేడుకలలో పాల్గొన్నారు.ఆనందోత్సాహాల మధ్య కూటమి నాయకులకు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి వారి ఆశీర్వాదం తీసుకుని తమ ఆప్యాయతను చాటారు.అనంతరం నియోజక వర్గ నాయకులకు కార్యకర్తలకు తమ నివాసం వద్ద తేనీటి విందు ఏర్పాటు చేసి రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ..తోడపుట్టిన సోదరికి జీవితాంతం కష్ట సుఖాల్లో తోడుంటానని సోదరుడు ఇచ్చే అభయమే రక్షాబంధన్ అని. తరాలు మారినా, యుగాలు గడిచినా వన్నె తరగనిది ఈ పండుగని అన్నారు.మూడు తరాలుగా మహిళల రక్షణగా నిలిచి సంక్షేమానికి కృషి చేసినది అన్న ఎన్టిఆర్, చంద్రబాబు,లోకేష్ లు అని వారు రాష్ట్ర మహిళలకు తోబుట్టువుగా,అన్నగా , తమ్ముడిగా ఉంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు.వారు మాత్రమే "అన్న" అనే పిలుపుకు అర్హులన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటినుంచి మహిళల పక్షపాతి అని గుర్తు చేశారు.

దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆడ బిడ్డలకు ఆస్తి లో సమాన హక్కు కల్పించా రన్నారు. ఆర్టీసీలో మహిళా కండక్టర్ల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఓ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని అలాగే మండల వ్యవస్థను ఎన్టీఆర్ రద్దు చేశారని.. అదేవిధంగా రెండు రూపాయలకే పేదవాడికి కిలో బియ్యం అందించారని ఈ నిర్ణయాలతో ఆంధ్రుల ఆరాధ్య దైవంగా ఆంధ్రులందరికీ అన్నగా మారిపోయాడన్నారు. తనకు రాజకీ యంగా, శాసన సభ్యురాలు గా అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ యేనని అన్నారు. మహిళలకు సంపూర్ణ రక్షణ, ఆర్థిక సామాజిక భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తనను సొంత అన్నలా ఆదరించి, తన భార్యనుతోడబుట్టిన సోదరీల అభిమానించిన సోదర సోదరీమణుల అనురాగమే తమకు రక్షాబంధనం అన్నారు.

# వేట నిషేధ భృతి 20 వేలు తక్షణమే ఇవ్వాలి

**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మత్స్య కారుల మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో మత్స్యశాఖ జిల్లా అధికా రీ వారికార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. వేట నిషేధ భృతిని 20వేలు మత్స్య కారులకు ఇవ్వాలని ఆల్ ఇండియా మత్స్య కారుల మత్స్య కార్మికుల సంఘం డిమాండ్ చేస్తూ విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కమిటీ మెంబర్ సిహెచ్ రమణి మాట్లాడుతూ వేట నిషేధ భృతి 15 రోజులు 20 రోజులలో మత్స్యకారుల ఖాతాలో జమ అయ్యేదని నాలుగు నెలలు గడిచిన ఇంతవరకు మత్స్యకారుల ఖాతాలో ఒక రూపాయి కూడా పడలే దని వాపోయారు ఎన్నికల ప్రచారంలో వేట నిషేద భృతి 20, వేలు ఇస్తాను అని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని తక్షణం అమలు చేయాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు మాటలకే పరిమితం కాకుండా చేతుల్లో కూడా చూపించాలని ఆమె అన్నారు. ఆల్ ఇండియా మత్స్య కార సంఘం జిల్లా నాయకులు ఉప్పాడ సత్యనారాయణ మాట్లాడుతూ వేట నిషేధం రెండు నెల కాలంలో అప్పులు చేసుకుని జీవనం సాగించారని ప్రభుత్వం రేషన్ కార్డు ముడిపెట్టకుండా అర్హులైన వారందరికీ వేట భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లాలో ఉన్న మత్స్యకారులందరూ ఈ వేట నిషే భృతి కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు మత్స్యకారులు ఈ



కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం నాయకులు సంగాడి ఈశ్వరరావు మాట్లాడుతూ మా మత్స్య సంపద విదేశాలకు ఎగుమతుల రూపంలో భారతదేశానికి ఎంతో ఆదాయాన్ని ఇస్తుందని అన్నారు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని మత్స్య కారులకు రెక్కాడితే గాని డొక్కా ఆడదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని అన్నారు లేదంటే మత్స్యకారులు ఉద్యమం బాట పడతారని అన్నారు అనంతరం జిల్లా మత్స్య శాఖ అధికారు లైన సూపర్నెంట్ వారికి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అప్పారావు పి రాజు బి చిన్నస్వామి పి కనకరాజు అంగాడి ఈశ్వరరావు నూకరాజు పిఎన్ రావు లక్ష్మణరావు చెక్క నూకరాజు వనమాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఎల్.ఓల వేతనాలు ఎగ్గొట్టిన ఎన్నికల సంఘం ..!?

**బకాయిలు భేషరతుగా చెల్లించాలని వినతి.. ఎన్నికల సంఘానికి చెప్తామన్న తాహసిల్దారు**




**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం బహు దొడ్డది. ప్రభుత్వ యంత్రాంగంలోని వివిధ శాఖల అధికారులతో ఎన్నికల విధులను అదనంగా నిర్వహింప చేయడం, ఆపై వారికి చెల్లించాల్సిన వేతనాలను చెల్లించకుండా ఎగ్గొట్టడం పరిపాటి అయిపోయింది. ఇలా సుమారు రెండేళ్ళుగా ఇదే తీరు కొనసాగుతున్నది. ఆ బకాయిలను చెల్లిస్తుందో... చెల్లిస్తే ఎప్పుడు చెల్లిస్తుందో, ఒక వేళ చెల్లించకపోతే ఎందుకు చెల్లించదో కూడా ఎన్నికల సంఘం సదరు సిబ్బందికి స్పష్టం చేయడం లేదు. రెండేళ్ళుగా ఇదే తంతు నడుస్తోంది. ప్రతీ ఎన్నికలకు ముందు కూడా రెవిన్యూ శాఖ నుంచి వీఆర్వోలు, వీఆర్ఏలు, పంచాయతీ రాజ్ శాఖ నుంచి పంచాయతీల సిబ్బందిని ఎన్నికల విధులకు రాష్ట్ర ఎన్నికల సంఘం వినియోగించు కుంటోంది. ఓటర్ల వివరాలకు ఆధార్ సీడింగ్, ఓటర్ల జాబితాలో కులం నమోదు, మృత ఓటర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, పాత ఓటర్ల వివరాల మార్పులు, చేర్పులు, సవరణలు(క్లెయిమ్ ప్రొసీడింగ్స్), ఓటర్ల జాబితాల తయారీ, వేసవిలో ప్రత్యేక సమీక్షా సమావేశాల నిర్వహణకు హాజరు వంటి విధుల భాధ్యతలను బిఎల్ఓల నెత్తిన ఎన్నికల సంఘం పెడుతోంది. పాపం ఈ బిల్ఓలు ఒక పక్క వారి మాతృ శాఖల విధులను యధావిధిగా ఏ లోపం లేకుండా నిర్వహిస్తూనే మరోపక్క ఎన్నికల సంఘం విధులను కూడా అదనంగా సక్రమంగా నిర్వహిస్తూ ఉన్నారు. దీనికి గాను ప్రతీ నెలకూ రూ. 500 లో చొప్పున ఎన్నికల సంఘం చెల్లించాల్సి ఉంది. ఎన్నికల సంఘం విధుల నిర్వహణ అంటే కత్తి మీద సామే. ఎంతో మానసిక వత్తిడి, విశ్రాంతి లేకుండా విధులను నిర్వహించాల్సి వస్తోంది. ఇక అత్యవసరంగా తెల్ల కాగితాలు కొనుగోలుకో, జెరాక్స్ కాపీలకో కొందరు బిల్ఓల జేబులకు చిల్లులు కూడా పడుతున్నాయి. దీనికి తోడు రాజకీయ పార్టీల జోక్యం అదనం. మా పార్టీ వారి ఓట్లు తొలగించారు. ఎదుటి పార్టీ వారికి బహుళ ఓట్లు నమోదు చేశారు. నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి బదులు బిఎల్ఓలు రాజకీయ పార్టీల కొమ్ము కాస్తున్నారు అంటూ సత్య దూరమైన, హేతుబద్ధత లేని ఫిర్యాదులను చేస్తూ బీఎల్ఓలను ఎన్నికల ముందు రాజకీయ పక్షాలు ఓ ఆట ఆడేసు కుంటున్నాయి. బిఎల్ఓల ఆత్మ విశ్వాసాన్ని యధాశక్తీ దెబ్బ తీస్తున్నాయి. సరే... ఇవన్నీ ఓర్చుకున్నా అదనపు విధుల నిర్వహణకు అదనపు వేతనం సకాలంలో ఎన్నికల సంఘం చెల్లిస్తున్నదా అంటే అదీ లేదు. రమారమి రెండేళ్లుగా విధులను నిర్వహింప చేసుకోడమే తప్ప ఈ కాలానికి నయా పైసా విదిల్చిన పాపాన పోలేదు. హళ్ళికి హళ్ళి సున్నకు సున్న సామెత మాదిరిగానే ఉంది పరిస్థితి. మరో విచిత్రం ఏమంటే 2024 సార్వత్రిక ఎన్నికల్లో 5 లేదా ఆరు రోజులు ఎన్నికలు విధులను నిర్వహించిన స్థానికేతర ఎన్నికల అధికారులకు మాత్రం ఓటింగు ముగిసిన వెంటనే వారి వేతనాలను పువ్వుల్లో పెట్టీ మరీ ఇచ్చి ఎన్నికల సంఘం చెల్లించింది. కానీ దీనికి భిన్నంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిఎల్ఓలు అందరికీ కూడా రెండేళ్లుగా బకాయిలు పెడుతూ వస్తోంది. స్థానిక బీఎల్ఓల వేతనాలు చెల్లింపులో మాత్రం రెండేళ్లుగా తాత్సారం చేస్తోంది. ఇదో రకం వివక్ష కాబోలు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో 14 పంచాయతీలు, 16 సచివాలయాల పరిధిలో మొత్తం 49 పోలింగ్ బూత్ లు, 49 మంది బీఎల్ఓలు ఉన్నారు. తాజా ఎమ్మెల్సిల ఎన్నికల నేపధ్యంలో శంఖవరం తాహసిల్దారు కార్యాలయంలో ఈ బీఎల్ఓలకు తాహసిల్దారు ఎస్.పోతురాజు సోమవారం ఎన్నికల శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం సహాయక ఎన్నికల అధికారి హెూదాలో ఉన్న తాహసిల్దారుకు బిఎల్ఓలు తమ పరిస్థితిని వివరించారు. ఎలక్షన్ ముందు నుండి ఆధార్ సీడింగ్, క్లెయిమ్ ప్రాసెసింగ్ లు, స్పెషల్ సమ్మర్ రివిజన్ క్యాంపులు చేసినా కూడా తమ బీఎల్ఓలకు ఎటువంటి వేతనం ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. వేతనాలు ఇప్పించాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. ఎన్నికల సంఘానికి నివేదిస్తానని తాహసిల్దారు పోతురాజు బీఎల్ఓలకు మాట ఇచ్చారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళకు రాఖీ పౌర్ణమి
# బ్రహ్మకుమారీలు శుభాకాంక్షలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్** శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు కు మండపేట బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బ్రహ్మకుమారీలు ఎమ్మెల్యే వేగుళ్ళ ను కలిసి రాఖీలు కట్టి, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆరోగ్య సేవలకు
# అనుమతి తీసుకోండి
## మంత్రి కందుల దుర్గేష్




**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** పేదలకు అవసరమైన వైద్య సేవలను అందుబాటు ధరల్లోని చేయాలని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కాకినాడ భానుగుడి సెంటర్లో సోమవారం డాక్టర్ అగర్వాల్ ఐ కంటి ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ చాలామందికి కరోనా మహమ్మారి వల్ల కంటిపై ప్రభావం చూపిందన్నారు. అందువల్ల కంటికి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వీడి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 10 దేశాల్లో 200 బ్రాంచులు అగర్వాల్ కంటి ఆసుపత్రిలను ఏర్పాటుచేసి మన్ననలను పొందడం చాలా సాహసమని ప్రశంసించారు ఏపీలో మరిన్ని బ్రాంచులు విస్తరించాలని మంత్రి దుర్గేశ్ ఆశాభావం చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు (కొండబాబు) మాట్లాడుతూ పేదలకు అందుబాటులో ఉండేలా ఆరోగ్యశ్రీ అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని దానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని వనమాడి చెప్పారు. అనంతరం మంత్రి దుర్గేష్కు ఆసుపత్రి సీఈవో రాహుల్ అగర్వాల్ చిరు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు జేమ్స్ సుబ్రత్ కుమార్ ఆడమ్స్, కే శ్రీనివాసరావు, మహమ్మద్ అజార్, అజీమునిషా మహమ్మద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## సీతానగరంలో వైద్యాధికారులు
# క్రొవ్వొత్తులతో నిరసన



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో మహిళా డాక్టర్లకు రక్షణ కల్పించాలని ప్రజా ఆరోగ్యం కోసం పనిచేసే వైద్యులకు ప్రత్యేక చట్టం తీసుకు రావాలని సీతానగరం మండల ప్రభుత్వ వైద్యాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిరంతరం సేవలందిస్తున్న వైద్యాధికారిణిపై అత్యాచారం చేసి హత్య చేయడం చాలా దారుణమని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దోషులను కఠి నంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. మహిళా డాక్టర్లపై ఇటు వంటి సంఘటనలు ఇకపై జరగకుండా డాక్టర్ల కోసం ఒక ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ రాజు, డాక్టర్ వై రాణి, ఎం పి హెచ్ఈ, పిహెచ్ ఎన్, హెచ్ వి, ఏ ఎన్ ఎం, అశాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గతించిన ప్రతి క్షణాన్ని ఒకమధుర జ్ఞాపకంగా చూపించేది ఒక్క ఫోటోగ్రఫీ





రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ : గతించిన ప్రతి క్షణాన్ని ఒకమధుర జ్ఞాపకంగా చూపించేది ఒక్క ఫోటోగ్రఫీ మాత్రమేనని సూరారెడ్డి నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ మల్లీ డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరంలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మల్లీ డి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రతి వ్యవస్థలోనూ ఫోటోగ్రఫీ ప్రధాన పాత్ర పోషిస్తుందని, గతించిన ప్రతి క్షణాన్ని ఒకమధుర జ్ఞాపకంగా చూపించేది ఒక్క ఫోటోగ్రఫీ మాత్రమే అని అన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు నూతన వస్త్రాలు, పర్యావరణ సంరక్షణకై విద్యార్థిని విద్యార్థులకు మొక్కల వితరణ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్లు చిట్టూరి వి వి దుర్గాప్రసాద్, వేద రాజు వి ఎల్ గంగాధర్ రావు, సనుమూరి వెంకటేశ్వరరావు, డాక్టర్ మల్లిడి కృష్ణారెడ్డిని యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే పర్యావరణంపై అవగాహన ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె సత్యనారాయణ, కార్యదర్శి ఎంవివి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ రిజర్వేషన్ల తీర్పునకు
# వ్యతిరేకంగా పిలుపు

**సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలి అని మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్ డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఈనెల 21న రిజర్వేషన్ బచావో సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో జరిగే భారత బంద్ ను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్ కోరారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలకు నిరసనగా చేస్తున్న బంద్ కు సంపూర్ణంగా సహకరించాలని కోరారు.రాజీవ్ గాంధీ కళాశాల సమావేశహాలులో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ బంద్ నుంచి అత్యవసర సర్వీసులకు మినహాయింపు ఉందని చెప్పారు.ఆర్టీసీ, రైల్వే, విద్యాసంస్థలు, కార్యాలయాలు మూసివేసి భారత బంద్ కు సహకరించాలని కోరారు.తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఆందోళనకారులను అడ్డుకోవడం, అరెస్టు చేయడం, గృహనిర్బంధం చేయడం వంటి చర్యలకుపాల్పడవద్దని కోరారు. అంబేద్కర్ రాజ్యాంగంలో ఎక్కడా రిజర్వేషన్ వర్గీకరణ గురించి చెప్పలేదన్నారు. పార్లమెంటులో ఆర్టికల్ 341 ను సవరించిన తర్వాతే వర్గీకరణ చేయాలని, కాని సుప్రీంకోర్టు ధర్మాసనం నేరుగా వర్గీకరణపై తీర్పు ఇవ్వడం సరికాదన్నారు.రాజ్యాంగాన్ని అనుసరించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించాలని హర్షకుమార్ కోరారు.

# వికలాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ

**దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు, ప్రముఖులు ఆర్థిక సహాయం**



**కొవ్వూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** తాళ్లపూడి మండలం దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో ప్రత్తిపాటి అబెద్నెగో పర్యవేక్షణలో ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన 16 మంది వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందజేయుటకు 26 మంది నెల్లూరు వెళ్లి రావడానికి ఆర్థిక సహాయం అందించారు.పెనుమాక జోత్స్న అమ్మ ,తాళ్లపూడి మండల పోలీస్ డిపార్ట్మెంట్ వారు,బాబు, ప్రవీణ్, తాళ్లపూడి మానవతా సంస్థ, రాజు హోమ్ కేర్ సర్వీస్,ఓల్డేజ్ హోమ్ బాలకృష్ణ, తాళ్లపూడి మండలం న్యూస్ రిపోర్టర్ రాజా, జోడాల వెంకటేశ్వరరావు, చిడిపి గ్రామ సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు, పృధ్వితమ్ముడు, రాజకుమార్, రాజు, టీచర్ మోహన్ సార్ తదితరులు సహాయం అందించారు.ఒక ప్రకటనలో ప్రత్తిపాటి అబెద్నెగో మాట్లాడుతూ 16 మందికి వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందించడం ప్రముఖులు ఆర్థిక సాయం మరువలేనిది,వారికి మా దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి రాజు, ప్రభాస్,సుధాకర్ మరియు రాజులు పాల్గొన్నారు.

### మాలల పంతం మోడీ అంతం
# మాలల పంతం చంద్రబాబు అంతం

**స్లోగన్లతో మోరేత్తిన నిరసన కారులు**






**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ అల్లవరం మండల మాలమహానాడు ఆధ్వర్యంలోసోమవారం స్లొగన్స్ తో ధర్నా నిరసన తెలియజేసి గ్రీవెన్స్ రెడ్రెసల్ లో ఎంపీడీఓ కి పిర్యాదు చేయడం జరిగింది.ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్న దళితులు మాలల పంతం మోడీ అంతం, మాలల పంతం చంద్రబాబు అంతం అంటూ స్లోగన్ల తో నిరసన తెలియచేసారు. అనంతరం ఎంపీడీఓ కి ఫిర్యాదు కాపీ ని అందజేశారు,దీన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీఓ చెప్పడం తో ఆందోళన కారులు ఆందోళన విరమించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొనుకు బాపూజీ, నాతి శ్రీనివాసరావు, చింతా రామకృష్ణ, సాధనాల శ్రీను, మంగం నాగభూషణం,సాపే ధర్మరాజు, వడ్డి గంగ, పల్లి జేమ్స్,పులుసుగంటి రాజేశ్వరి, సాపే రమేష్, గోసంగి వెంకటేశ్వరరావు,పరమట శ్రీను, బళ్ళ సత్యనారాయణ, పోతుల నాగరాజు,సాపే సత్యనారాయణ, రేవు సుందర రావు,కలిగితి సత్యనారాయణ, చిత్రపు శ్రీను ,వడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల వివరాలు
# బహిరంగంగా ప్రదర్శించాలి

**గార్డ్స్ ఫర్ ఆర్టిఐ జాతీయ కన్వీనర్ వరదా నాగేశ్వరరావు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజులను అందరికీ కనబడేలా ఆయా పాఠశాలల యందు ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గార్డ్స్ ఫర్ ఆర్టిఐ జాతీయ కన్వీనర్ వరదా నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపాదనే ధ్యేయంగా పలు విద్యాసంస్థలు వెలిశాయని, నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు. ఒక పాఠశాల నెలకొల్పడానికి ముఖ్యంగా 32 రకాల డాక్యుమెంట్స్ ఉండాలని కానీ ఏదో మొక్కుబడిగా కొన్ని డాక్యుమెంట్స్ మాత్రమే చూపించి పాఠశాలలు నెలకొల్పుతున్నారని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇష్టానుసారంగా దోచుకుంటున్నా, విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు అని అన్నారు. ప్రతి పాఠశాలలోనూ విద్యాశాఖ నిబంధనలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ ఫర్ ఆర్టిఐ జాతీయ మహిళా కన్వీనర్ ఆకుల విజయభారతి, జిల్లా అధ్యక్షుడు దామిశెట్టి నాగరాజు, కడియం మండల అధ్యక్షుడు చిరుకూరి నాగేశ్వరరావు, నరమామిడి సాయిరాం, చిక్కాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### పుట్టినరోజు సందర్భంగా ఒంటెద్దు బాబీకి
# చిరు సత్కారం

**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్**

సి .డబ్ల్యూ. సి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రారాజు నివాసములో అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి పుట్టినరోజు సందర్భంగా రుద్ర రాజు నివాసములో కేక్ కట్ చేసి చాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా అమలాపురం గౌతం మహర్షి గోశాల అభివృద్ధికి వంటెద్దు బాబి 10.000. వేల రూపాయలు గిడుగు రుద్రరాజు చేతుల మీదుగా గోశాల సభ్యులు మల్లిబాబు మావుళ్ళయ్యకు అందజేశారు, ఈ సందర్భంగా పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, అమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అయితా బత్తుల సుభాషిణి, పీసీసీ డెలిగేట్ ధోనిపాటి విజయలక్ష్మి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాస్, ఏఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, వాకపల్లి రాంబాబు, ముల్లేటి వెంకటేశ్వరరావు, ఏలేశ్వరపు రాధాకృష్ణ, అయితా బత్తుల కుమార్ సింగ్ తదితరులు బాబికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### పవర్ లిఫ్టింగ్ పోటీలకు
# సహకారం అందిస్తా

**మెట్రోకెమ్ అధినేత ఎన్వి రావు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సెప్టెంబర్ నెలలో అమలాపురం పట్టణంలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు తమ మెట్రో కెమ్ తరుపున స్పాన్సర్షిప్ గా వ్యవహరిస్తానని ఆ సంస్థ అధినేత నందెపు వెంకటేశ్వర రావు ( బాలాజీ) హామీ ఇచ్చారు. తన స్వగృహం అమలాపురంలో కలసిన కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యుల కు ఈ మేరకు హామీ అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు బాలాజీకి కృతజ్ఞతలు తెలిపారు. చిన్ననాటి స్నేహితుడు ఎనుమల పద్మారాజును గురించి ఆరా తీయగా మీ పక్కన కూర్చున్న వ్యక్తి ఆయనే అనడంతో సంబ్రమాశ్చర్యాలు వ్యక్తం చేశారు. మర్యాద పూర్వకంగా కలసిన వారిలో కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎనుముల కృష్ణ పద్మరాజు, సెక్రెటరీ ఒంటెద్దు వెంకన్న నాయుడు, పిఈటి బుజ్జి, ఎం.వి సముద్రం,సిహెచ్ రాజబాబు, ఎం వీరేంద్ర, బి యశ్వంత్ పి వందన కోచ్ కంకిపాటి వెంకటేశ్వరా రావు తదితరులు వున్నారు.

### వెంకట్ పాలమూరికి శ్రీ శ్రీ కళావేదిక
# ఆధ్వర్యంలో పురస్కారం



**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ గారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన "తెలుగు భాషా దినోత్సవ సంబరాలు" " 138వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో అంబాజీ పేటకు చెందిన సామాజిక సహజకవి, జాతీయ పురస్కార గ్రహీత వెంకట్ పొలమూరి నీ స్థానిక అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఘనంగా సన్మానించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్ సీను జిల్లా అమలాపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి వెంకట పాలమూరికి అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో కవులు కళాకారులుతో పాటుగా మాకే బాలార్జున సత్యనారాయణ, బి.వి.వి.సత్యనారాయణ, తరపట్ల సత్యనారాయణ, జి. ఈశ్వరి భూషణం, కొల్లి రమావతి, చిట్టే లలిత, నల్లా నరసింహమూర్తి,శ్రీమతి కుంపట్ల సుభాషిణి, జల్లి సుజాత ,ప్రముఖ టీ వి యాంకర్ శిల్పిక, ప్రభా శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

### బంద్‌కి సహకరిస్తామన్నా
# ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు





**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకోలు తాతాజీ ని, అదేవిధంగా మరో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు భావన సత్తిబాబు ని సోమవారం కలిసి 21 వ తేదీన జరిగే భారత్ బంద్ కు సహకరించవలసిందిగా అంబేద్కర్ కోనసీమ జేఏసీ కోరడం జరిగింది. స్వచంధం గా సహకరిస్తామని అధ్యక్షులు తెలిపారు.అదేవిధంగా గోల్డ్ వర్క్ సంఘం వారిని వర్తక సంఘం వారిని , వివిధ స్కూల్స్ కాలేజెస్ యాజమాన్యం కూడా కలిసి భారత బందుకు సహకరించవలసిందిగా కోరడమైనది ప్రతి ఒక్కరు కూడా మీ బంద్ కి సహకరిస్తామని చెప్పడం జరిగిందని జేఏసీ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఏకే భీమారావు, ఉండ్రు బాబ్జీ, జల్లి శ్రీనివాసరావు, నాతి శ్రీనివాసరావు, చింతా రామకృష్ణ, చీకురుమల్లి కిరణ్ కుమార్, బొంతు రమణ, ఉటల వెంకటేష్, మోకా శ్రీను ఉబ్బన శ్రీను, నిండు దేవిడ్ రాజ్, సాపే రమేష్, రేవు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధులను మోసగించే
# మహిళా దొంగ అరెస్టు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సూపర్ డెంట్ ఆఫ్ పోలీస్ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి భవ్య కిషోర్ పర్యవేక్షణలో వృద్ధులను మోసగించి బంగారు ఆభరణాలు దొంగిలించే మహిళను అరెస్టు చేశాము అని సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్ వెల్లడించారు.రాజమహేంద్రవరం స్థానిక దిశ పోలీస్ స్టేషన్ నందు సోమవారం ఉదయం సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఓంటరి వృద్ధులను నమ్మించి మోసగించివారి నుంచి బంగారం దొంగిలించే నడింపల్లి సూర్య చంద్ర చక్ర జగదాంబ అనే మహిళను పోలీసులు అరెస్టు చేశారు.సోమవారం పోలీసులు ఆ వివరాలను మీడియాకు తెలిపారు. ముద్దాయి పేరు నడిపల్లి సూర్య చంద్ర చక్ర జగదాంబ అలియాస్ బుజ్జి, భర్త అనిల్ కుమార్(లేట్)చెరువుగట్టు, అంగర గ్రామానికి చెందిన. ప్రస్తుతం నివాసం బొమ్మూరు గ్రామమంలోని నయరా పెట్రోల్ బంక్ దగ్గరలో చేరువుగట్టు దగ్గర గల ఇంటిలో ఉంటోంది. ముద్దాయి ఒంటరిగా ఉండే ముసలివాళ్ళు ఉంటున్న ఇల్లు చూసుకుని వారితో పరిచయం ఏర్పరచుకొని పనిమనిషిగా వాళ్ళ ఇంటిలో చేరి వారిని నమ్మించి వారికి అన్నం, ప్రసాదం, జ్యూసులు,కూల్ డ్రింక్స్ మొదలగువాటిలో నిద్రమాత్రలు కలిపి వాళ్ళు స్పృహకోల్పోయిన తరువాత వారి ఒంటిమీద ఇంట్లో ఉన్న బంగారు వస్తువులను దొంగిలించుకుని పోతుంది.

**గతంలో ఉన్న కేసులు :** 16 కేసులలో ముద్దాయి గా ఉండి, 10 కేసులలో జైలు శిక్ష అనుభవించి, 2021 సంవత్సరం ఆగస్టు నెలలో జైలు నుండి విడుదల అయ్యి తరువాత సుమారుగా18 దొంగతనాలు పైన చేసింది.అరెస్టు చేసిన ఆమె నుంచి సుమారు 273.8 గ్రాముల బంగారు వస్తువులను రికవరీ చేశారు.మిగిలిన 12 కేసులలో రికవరీ కావలసిన బంగారు వస్తువులు వివిధ ఫైనాన్సు , బ్యాంకర్స్ వద్ద తనఖా పెట్టింది.అవి రికవరి చేయవలసి ఉందని పోలీసులు తెలిపారు.ఈ కేసులో పురోగతి సాధించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

### 19 నుంచి జెమిని టీవీలో సరికొత్త సీరియల్
# 'అమ్మకు ప్రేమతో' ప్రారంభం





**హైద్రాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రముఖ సినీ దర్శకుడు వర ముళ్లపూడి దర్శకత్వంలో అన్విక ఆర్ట్స్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సరికొత్త సీరియల్ 'అమ్మకు ప్రేమతో' ప్రముఖ దర్శకుడు,రచయిత సంజీవ్ మేగోటి సంభాషణలు అందిస్తున్న ఈ సీరియల్ జెమిని టీవీలో ఆగస్టు 19వ తేదీ నుంచి , ప్రతి రోజూ అంటే , సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 12:30 గంటలకు , మళ్ళీ తిరిగి రాత్రి 09:30 గంటలకు ప్రసారం అవుతుంది. అమ్మ అంటే దైవం.అమ్మ అంటే ఈ సృష్టికి మూలం. అలాంటి అమ్మ, తాను చేయని తప్పుకి తన పిల్లలని కోల్పోతే? అసలు తన పిల్లల్ని ఎందుకు కోల్పోయింది? మళ్ళీ ఆ తల్లీ పిల్లలు కలుస్తారా? ఇదే "అమ్మకు ప్రేమతో" సీరియల్ కథ. ఇది బంధాలు, అనుబంధాల కోసం పరితపించిపోయే మనుషుల కథ. నిజమైన కుటుంబం అంటే ఏంటో, నిజమైన ప్రేమ అంటే ఏంటో ఈ సీరియల్ లోని సన్నివేశాలు మనసుకి హత్తుకునేలా చెబుతాయి. ఎంత కఠినమైన మనసునైనా కరిగించే బలం ప్రేమకు మాత్రమే ఉంది అని ఈ కథనం నిరూపిస్తుంది.ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు వినూత్నమైన సీరియల్స్ అందిస్తున్న జెమిని టీవీ లో ప్రారంభం కానున్న ఈ సీరియల్ లో హీరోగా శ్రవణ్ కుమార్ (మగువ మగువ ఫేమ్) , హీరోయిన్స్‌గా హన్సిత విజయన్, కశ్వి నటిస్తుండగా, రాజేశ్వరి నాయర్, శిరీష్ సౌగంధ్, సురేష్(ముద్ద మందారం), రాఘవ, విజయ్ రెడ్డి, రోజా భారతి, జ్యోతి పూర్ణిమ, దేవి శ్రీ ప్రభు, రాజేంద్ర కుమార్, చిన్ని కృష్ణ, విజయ, యశ్వంత్ సూర్య, మహతి, బి.ఎన్ శర్మ, శ్రీ రామ్ రమేష్, నిర్మలమ్మ, పుష్ప, ఆర్.కె నాయుడు, నేత్ర రెడ్డి, మాధవ సాయి తదితరులు సపోర్టింగ్ క్యారెక్టర్స్ పోషిస్తున్నారు. నిర్మాణ సంస్థ: అన్విక ఆర్ట్స్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : ప్రకాష్ రెడ్డి , ప్రొడక్షన్ కంట్రోలర్ : కొల్ల గంగాధరం కాస్ట్యూమ్స్: సతీష్ , మేకప్ బీ శ్రీను, డిఓపి: చేగు మురళి కృష్ణ, ప్రత్తిపాటి విజయ్ కుమార్, మ్యూజిక్ : సాయి మధుకర్,ఎడిటర్ : దొండపాటి రాజేష్ చౌదరి, కథ: గాంధీ మనోహర్, స్క్రీన్-ప్లే, డైలాగ్స్: సంజీవ్ మేగోటి సహదర్శకులు: బుర్రి ప్రశాంత్, ఆయన్ష్ రెడ్డి , సహ-నిర్మాతలు: బోదంగి మురళీ కృష్ణ, అంజు ఫిల్మ్స్ నారాయణ మూర్తి ,నిర్మాత: సంజీవ్ మేగోటి , ఎపిసోడ్ దర్శకుడు: సుభాష్.ఆర్,దర్శకుడు: వర ముళ్ళపూడి తదితర తారాగణం ఉన్నారు.

# సెంట్రల్ ఖైదీలకు రాఖీలు కట్టిన ఆదిత్య వాలంటీర్లు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు కేంద్ర కారాగారం లో ఖైదీలందరికీ రాఖీలు కట్టి, బత్తాయి యాపిల్ పండ్లు చాక్లెట్స్ పంచారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ జి .వి ఎస్ .నాగేశ్వరరావులు వాలంటీర్లకు స్ఫూర్తినిచ్చి ఖైదీలను అన్నయ్య అని పిలిపించి అక్కడ కుటుంబ వాతావరణాన్ని తలపింప చేశారు. కొంతమంది ఖైదీలు వాళ్ళ కుటుంబాన్ని చూసినట్లుగా భావన కలిగి భావావేశానికి లోనయ్యారు. ఈ రక్షాబంధన్ కార్యక్రమంలో. ఎస్. ఓ.బి జైలర్ కె .సురేష్, డిప్యూటీ జైలర్ సిహెచ్. వి. సత్యనారాయణ తదితర



అధికారులు పాల్గొన్నారు. ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ ఒక కుటుంబ వాతావరణం అందించాలని సదుద్దేశంతో గత 2004 నుండి ఇప్పటివరకు ప్రతి ఏటా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ వాలంటీర్లు అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, ఖైదీ లందరూ కూడా సత్ప్రవర్తనతో మారారు కాబట్టే ఈ రాఖీ అవకాశం వాలంటీర్లకు లభించిందని అన్నారు. డాక్టర్ బి హెచ్. వి. రమాదేవి మాట్లాడుతూ ఇక్కడ అందరూ నేరస్తులే ఉండాలని లేదనీ ,నేరం ఆరోపింపబడినవారు, పరిస్థితుల వలన నేరం చేసిన వారు ఉంటారని ప్రతి ఒక్కరిలో మానవత్వం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇప్పటివరకు వాలంటీర్లు ఈ విధంగా కేంద్ర కారాగారానికి వచ్చి రాఖీలు కట్టడం ఖైదీల ముఖంలో ఆనందోత్సాహాలు చూడడం తమకు మరపురాని అనుభూతి కలిగించిందని తెలియజేశారు. ఆదిత్య పలు రంగాలలో సేవా కార్యక్రమాలు చేయడం తమకు చాలా ఆనందకరంగా ఉందని ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణి కుమార్ ఎస్.కె ఎన్.రెహమాన్,రామకృష్ణ చంద్రశేఖర్లు,అందరికీ రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు.

### రావులపాలెంలో ఘనంగా

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**రావులపాలెం, విశ్వం వాయిస్ :** ఘనంగా రావులపాలెంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. సోమవారం ఫోటోగ్రఫీ యూనియన్ ప్రెసిడెంట్ ముత్యాల సతీష్ చంద్ర, గౌరవ జిల్లా అధ్యక్షులు రామారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, ఆధ్వర్యంలో కాపు కళ్యాణ మండపంలో యూనియన్ సభ్యులంతా ఒక మీటింగ్ ఏర్పాటు చేసి ఫోటోగ్రఫీ ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు. ముందుగా లూయిస్ డాగురె ఫోటో కు నివాళులర్పించారు. వికలాంగుల అనాధాశ్రమలకు వెళ్లి బియ్యం బస్తాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే ఫోటోగ్రఫీ ఒక కల అని సృష్టికే సృష్టించగల శక్తి ఒక ఫోటోగ్రాఫికే ఉందన్నారు. కెమెరా సృష్టికర్త అయిన లూయిస్ డాగూరే ఫొటోగ్రఫీ రంగాన్ని అభివృద్ధి చేసి ఈరోజు మన మందరము మనుగడ సాధించగలుగుతున్నము అంటే ఈ మహనీయుడి యొక్క ప్రతిభ వలనే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, మండలాల ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ సభ్యులు అందరూ పాల్గొన్నారుఅలాగే యూనియన్ పదవి విరమణ చేసిన సభ్యులకు ఫోటోగ్రాఫర్లంతా ఘనంగా శాలువా కప్పి మెమొంటో జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు .కొత్త యూనియన్ సభ్యులను నూతన ప్రెసిడెంట్ ను ఎన్నుకున్నారు. యూనియన్ ప్రెసిడెంట్ గా గుబ్బల వెంకట రమణ, సెక్రటరీ రాగి ఆంజనేయులు, ట్రెజరర్ నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ సత్తిబాబు, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, సలహాదారులు సత్యనారాయణ, పార్ధసారథి, మెంబర్లు గా రాజు, అయ్యప్ప, తేజ, నాగరాజు, నాగేందర్ రెడ్డి, సురేష్, డి రాజు, శేఖర్ ,వీరాంజనేయులు, కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

### బ్యూటిషన్ కోర్స్ నేర్చుకోవాలనుకునే వారికి అందుబాటులో

# మీనాక్షి మేక్ ఓవర్ అకాడమీ



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** బ్యూటిషన్ కోర్స్ నేర్చుకోవాలనుకునే వారికి అందుబాటులో మీనాక్షి మేక్ ఓవర్ అకాడమీ ఉందని రాష్ట్ర పర్యాటక ,సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం రాజమండ్రి నారాయణపురంలో మీనాక్షి మేక్ ఓవర్ అకాడమీ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యూటిషన్ కోర్స్ నేర్చుకోవాలనుకునే వారికి అందుబాటులో మీనాక్షి మీకు అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. బ్యూటిషన్ కోర్సులు నేర్చుకోవాలి అనుకునేవారు హైదరాబాద్,వైజాగ్ తదితర ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారని అన్నారు. మీనాక్షి మేక్ ఓవర్ అకాడమీ రాజమండ్రిలో ఏర్పాటు చేయడం వల్ల బ్యూటిషన్ కోర్స్ అందుబాటు లోకి వచ్చిందని పేర్కొన్నారు. మీనాక్షి మేక్ఓవర్ అకాడమీవ్యవస్థాపకురాలు మీనాక్షి మాట్లాడుతూ తమ వద్ద బ్యూటీషన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మావద్ద ప్రొఫెషనల్ మేకప్, బ్యూటిషన్, కాస్మోటాలజీ, పర్మినెంట్ మేకప్, బ్రైడల్ మేకప్, మెడి ఫేషియల్ తదితరు కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కోర్సులు నేర్చుకునే వారికి 50 శాతం రాయితీ ఇస్తామని తెలిపారు. తమ వద్ద వెడ్డింగ్ మేకప్, రేటెడ్ జ్యూవలరీ లభిస్తాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వై దేవిప్రసాద్, రుక్యసయ్యద్, రామ్మోహన్, నాని, దుర్గాప్రసాద్, గోపి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ సభలు పారదర్శకంగా

# నిర్వహించాలి

**ఎంపిడిఓ కృష్ణ మోహన్**




**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, పి ఆర్, ఆర్ డబ్లూ ఎస్ ఏ ఇ లు సంపన్న, స్వామి, ఏ పి ఓ శ్రీను బాబు, ఈఓ ఆర్డి సత్యనారయణ మూర్తి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు అయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఈ నెల 23 న మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభ నిర్వహణ పై ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో జారీ చేసిన సూచనలు అమలు చేయడం పై పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు కు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ అవగాహనా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఈ దిగువ అంశాలను గ్రామ సభలు సందర్భంగా కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాటించాలన్నారు. గ్రామ సభ నిర్వహణ ప్రదేశం, సమయం గ్రామంలోని ప్రజా ప్రతి నిధులు, వయోజనులు అందరికీ ముందస్తు సమాచారం ఇవ్వడం, టాం టాం ద్వారా విస్తృత ప్రచారం కల్పించడం, హాజరు అయ్యే గ్రామస్తులకు నీడ, కూర్చునే ఏర్పాట్లు, త్రాగునీరు, స్నాక్స్ , మైక్, బ్యాక్ డ్రాప్ వంటివి చూడాలి, గ్రామంలో అత్యంత అవసరమైన సి సి రోడ్స్, డైన్ పనులు గ్రామసభలో గుర్తించి తీర్మానం ఆమోదం కాపీ తో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తో అంచనాలు వేయించి ఉపాధి హామీ సిబ్బంది తో బ్లూ ఫ్రాగ్ యాప్ లో నమోదు చేయాలి, ఉపాధి హామీ వేజ్ సీకర్స్ కు పథకం ద్వారా గ్రామాల్లో అమలు జరిగే ప్రయోజనాలు, సదుపాయాలు తెలియచేయాలి, గత సంవత్సరం లో చేపట్టి పూర్తి చేసిన, పురోగతి లో ఉన్న పనులు వివరాలు గ్రామ సభలో చదివి వినిపించాలి, 2024- 25 లో చేపట్టే పనులు గురించి తెలియచేయాలి,సామాజిక తనిఖీ ప్రాముఖ్యత వివరించాలి,పనుల్లో పారదర్శకత, జవాబు తారీ తనం గురించి తెలపాలి సమాచారం బోర్డులు ఏర్పాటు చేయాలి, గ్రామసభ తీర్మానం, సభ యొక్క 3 ఫోటో లు వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలి అనేవి ముఖ్య అంశాలు అని తప్పనిసరిగా పాటించాలి అని ఎంపీడీఓ తెలిపారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, పి ఆర్, ఆర్ డబ్లూ ఎస్ ఏ ఇ లు సంపన్న, స్వామి, ఏ పి ఓ శ్రీను బాబు, ఈఓ ఆర్డి సత్యనారయణ మూర్తి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



### క్వారీ ఏరియా శివాలయంలో

# పంచలోహ విగ్రహాలు

**షర్మిల రెడ్డి దంపతులు శాస్త్రోక్తంగా సమర్పణ**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక క్వారీ ఏరియా ఎమ్మెస్సార్ నగర్ లో ప్రసిద్ధి గాంచిన శ్రీ కళ్యాణి దేవి సమేత శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పంచలోహ విగ్రహాలను సమర్పణచే కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వర్గీయ మేడపాటి సీతారామరెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య సుశీలాదేవి, కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి, కోడలు షర్మిల రెడ్డి, మనుమరాలుహంసినీ శ్రీయారెడ్డి,మనుమడు అభినవ్ సిద్ధార్ధ్ రెడ్డి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. షర్మిల రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి దంపతులు ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చ, సమర్పించారు. పలువురు భక్తులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వేగుళ్ళకు ఆవిర్భావ దినోత్సవ

# వేడుకలకు ఆహ్వానం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్:** రాయవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలమ్మతల్లి ఆవిర్భావ దినోత్సవం సంధర్బంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు మండల ఎంపిపి నౌడు వెంకటరమణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆహ్వానించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే దుశ్శాలువాతో, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తల శ్రీను, బర్ల రాజు, యాసలపు శ్రీను, తదితర్లు ఉన్నారు.

### ఘనంగా ప్రపంచ

# ఫోటోగ్రఫీ దినోత్సవం

**వికలాంగుల ఆశ్రమంలో భోజనాలు ఏర్పాటు**
**సభ్యుని కుటుంబానికి ఆర్థిక సాయం**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ది గోదావరి ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ రిలేటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాజమండ్రి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే గారి చిత్రపటానికి అల్లు బాబి. రావ్ అండ్ రావ్ , కేత శ్రీనివాస్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజమండ్రి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రూపుదించిన జెండాని యూనియన్ గౌరవాధ్యక్షులు అల్లు బాబి ఆవిష్కరించారు. అనంతరం స్థానిక లాలాచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీలో సౌజన్య మనోవికాస్ చెవిటిమోగా వికలాంగుల ఆశ్రమంలోని విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. అలాగే సీనియర్ ఫోటోగ్రాఫర్ దివంగత ల్యాబ్ వెంకటేశ్వర కుటుంబానికి మార్ని లక్ష్మీనారాయణ చౌదరి 5000 రూపాయలు, యూనియన్ తరపున రూ.3200 మొత్తం రూ.8,200 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు అల్లు బాబి, అధ్యక్షుడు సిరి శ్రీను, సెక్రెటరీ లీల నాగు, ట్రెజరర్ ఆశ రాంబాబు, గౌరవ సలహాదారులు రావ్ అండ్ రావ్, కేత శ్రీనివాస్, ప్రభాకర్, కోఆర్డినేటర్ వానపల్లి బాబి, లక్ష్మీనారాయణ చౌదరి, నాగబాబు , తూట రాజేష్, బొట్ట ఈశ్వర్, ఎడిఎల్ సతీష్, మిక్సింగ్ గోపి, ఆనంద్, సురేష్, సాయి, కుమార్, జగదీష్, రోహిత్, ఎస్పి ప్రసాద్, భాను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలమ్మతల్లి ఆవిర్భావ దినోత్సవం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 20న ఆలయం వద్ద ఏకాహం రాయవరంలో తుల్యభాగ నదీతీరాన వెలసిన పోలమ్మ తల్లి ఆలయంలో ఈ నెల 20న పోలమ్మతల్లి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఆదివారం పోలమ్మతల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు నౌడు వెంకట రమణ మాట్లాడుతూ ఏటా శ్రావణమాసం మూడవ మంగళవారం పోలమ్మతల్లి ఆవిర్భావ దినోత్సవం సంప్రదాయంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో మంగళవారం ఉదయం 6 నుంచి బుధవారం ఉదయం 6 గంటల వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఏకాహం నిర్వహిస్తామన్నారు. అమ్మవారు వెలిసిన రోజును పురస్కరించుకుని ఉదయం నుంచి భక్తులను దర్శనానికి అనుమతిస్తామన్నారు. కార్యక్రమంలో విష్ణు సహస్ర పారాయణం, ఆధ్యాత్మిక భజన బృందాలు భక్తిగీతాలను ఆలపిస్తారన్నారు.

### ఐఏఎస్ సంస్థపై ఫేక్ ఆరోపణ

# చేసేవారు మానుకోవాలి

*నిరాధార ఆరోపణ చేస్తే సహించేది లేదు*

*ఐఏఎస్ సంస్థతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కు సంబంధం లేదు*

*ఐఏఎస్ సంస్థ డైరెక్టర్ అప్పలరెడ్డి వెల్లడి*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఐఏఎస్ (ఇండియన్ అడ్వటైజింగ్ సర్వీస్ )సంస్థ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆ సంస్థ డైరెక్టర్ అప్పలరెడ్డి అన్నారు. ఆదివారం దానవాయి పేట లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఏఎస్ సంస్థ 2013లో లండన్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2019లో యూట్యూబ్ జాబు ద్వారా అనేకమంది సబ్స్క్రైబర్లు చేసి ఉపాధి పొందుతున్నారని తెలిపారు. దేశంలో 20 లక్షల మంది ఉపాధి పొందుతుండగా, ఆంధ్రప్రదేశ్లో 50వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నట్లు తెలిపారు. తక్కువ ఆదాయం పెట్టుబడి పెట్టి ఎక్కువ ఆదాయం పొందుతున్నారని అన్నారు. సంస్థలో పెట్టిన పెట్టుబడి ఒక నెల రోజులలోపు వస్తుందని వివరించారు. ఐఏఎస్ సంస్థపై కొంతమంది నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వివరించారు. ఫేక్ ఆరోపణ చేసేవారు మానుకోవాలని సూచించారు. సమస్థ చేసే సేవా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కు ఈ సంస్థతో సంబంధం లేదని వివరించారు. సంవత్సరం చేస్తున్న ఆరోపణ మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం ఐఏఎస్ సంస్థ ప్రతినిధులు సి రాంబాబు ,కాపుగంటి రాజు, కొట్ని ఉపేంద్ర, ఐఏఎస్ సంస్థ రాజమండ్రి ఇన్చార్జి చింతపల్లి గౌతమ్, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 52 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం .జె .వి . భాస్కరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రం కాదు

# సంపద రాష్ట్రం అని నిరూపిద్దాం

*ఎన్నికల్లో కూటమి ఓగ్ధనాలు ఏమిటి..ఆచరిస్తున్నది ఏమిటో పవన్ కళ్యాణ్ చెప్పగలరా...*


*పోలవరం ప్రాజెక్ట్ ను కట్టలేని ప్రభుత్వం రాజధాన్ని నిర్మిస్తుందట !*

*ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించలేని అసమర్థులు*

*అంగీకరించే దమ్ము ధైర్యం పవన్ కళ్యాణ్కు వుందా : మేడా శ్రీనివాస్ సంచలన విమర్శ*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రం కాదు సంపద రాష్ట్రం అని నిరూపిద్దాం నేను సిద్ధం మీరు సిద్దామా అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ స్వచ్ఛమైన ఆంధ్రులను సూటిగా అడిగారు. ఈ సంధర్బంగా అయన మాట్లాడుతూ గతంలో అనేక సందర్భాల్లో పవన్ కళ్యాణ్ ఆంధ్ర పార్లమెంట్ సభ్యుల్లో చేవ లేకపోయిందని , కాస్త పౌరుషం రావటానికి ఒంటికి కారం పూసుకోండి అని ఆనాడు మన ఆంధ్ర రాష్ట్ర ఎంపి లను అవహేళన చేసిన పవన్ కళ్యణ్ నేడు ఆ మాటలకు కట్టుబడి ఉన్నారా ! నేటి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ఎంపి లు మోడీ సర్కార్ ను మన రాష్ట్ర హక్కులు, అభివృద్ధి కోసం ప్రశ్నించే సత్తా వారికి వుందా ! పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన ప్రేరణ ఏమిటో చెప్పాలని, అనేక సందర్భాల్లో పవన్ కళ్యాణ్ రెండే కులాలు ఆంధ్రప్రదేశ్ ను పాలిస్తారా అని ఊగిపోతు ఉపన్యాసాలు గుప్పించి ఆంధ్రుల్లో కుల వివాదాలకు ఆజ్యం పోసిన పవన్ కళ్యాణ్ నేడు ఏ కులానికి భజన చేస్తున్నారో చెప్పాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నిర్వీర్యం కావటానికి పవన్ కారణం కాదా ! అని, పవన్ కళ్యాణ్ 10 ఏళ్ల రాజకియ జీవితంలో తన ఉపన్యాసాలకు, నేడు ఆచరణకు పొంతన వుందా అని, పవన్ కళ్యాణ్ రాజకీయ మోసాలకు ఆంధ్రప్రదేశ్ లో కాబట్టి సాధ్యం అవుతుందని, తెలంగాణా,తమిళనాడు రాష్ట్రాల్లో అయితే ప్రజలు తగిన గుణపాఠం చెప్పేవరని, ప్రాంతానికొక మాటతో, పొంతన లేని గాలి మాటలతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను విషతుల్యం చేసేసారని, ఆంధ్రులు పవన్ కళ్యాణ్ను నమ్మకపోయినా తన ఆఖరి రాజకీయ మజిలిలో చంద్రబాబు పుణ్యమా అంటు ఉప ముఖ్యమంత్రి స్థాయిని పొందగలిగారని , ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నుండి ఇంత అన్యాయం జరుగుతున్నా పవన్ కళ్యాణ్ లో చేవ లేనట్టు తన అసమర్థతను చాటుకుంటున్నారని , ఇప్పుడు పవన్ కళ్యాణ్ కారం పూసుకుంటారా ! ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం పవన్ కళ్యాణ్ స్వయంగా ఆంధ్ర రాష్ట్ర పార్లమెంట్ సభ్యులకు కారం పూస్తారా అని ఆంధ్రులు వేయికళ్ళతో ఎదురు చూస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. పవన్ కళ్యాణ్ కు ఆంధ్రప్రదేశ్ కు జరుగుచున్న ద్రోహం కనపడక పోవటం బాదాకరమని, పోలవరం కట్టలేని పాలకులు ఆంధ్రప్రదేశ్ కు రాజదాన్ని నిర్మిస్టాననటం ఆశ్చర్యంగా వుందని, ఆంధ్రప్రదేశ్ ను నేడు అప్పుల ఉబిలోకి తీసుకెళుతున్నారని , ఆంధ్రుల అభివృద్ధి, బావితరాల భవిష్యత్ ను పాలకుల స్వార్ధనికి తాకట్టు పెడుతున్నారని, ఆంధ్ర రాష్ట్రం అప్పుల రాష్ట్రం కాదని, అత్యంత సంపద గల రాష్ట్రం అని నిరూపిద్దాం అని, అందుకు నేను సిద్దం, మీరు సిద్ధమా అని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ స్వచ్ఛమైన ఆంధ్రులను కోరారు. సభకు ఆర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి వి రమణ మూర్తి, దూడ్డే త్రినాద్, వర్ధనపు శరత్ కుమార్, సిమ్మా దుర్గారావు, దూడ్డే సురేష్, వాడపల్లి జ్యోతిష్, ఎమ్ డి హుస్సేన్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, నాగురి అన్నపూర్ణ, సుంకర వెంకట భాస్కర రంగారావు మాసా అప్పాయమ్మ, గెద్దాడ సుందరి, అడపా శేషగిరి తదితరులు పాల్గొనియున్నారు.



ఇదిగో ఇక్కడిలా వైట్ కలర్ ఔట్ ఫిట్ లో అమ్మడు బిగుసుకుపోయింది. క్లేవేజీ బ్యూటీని హైలైట్ చేస్తూ అగ్గిరాజేసింది. కెరీర్ ప్రారంభించి రెండు దశాబ్ధాలకు చేరువలో ఉన్నా చిం(ద్రాగదా సింగ్ ఇంకా నత్తకనడనే సాగుతోంది. బాలీవుడ్ లో సినిమాలు చేస్తోంది అంటే చేస్తోంది అనుకోవడం తప్ప అమ్మడి పేరు ఇంతవరకూ మార్మోగింది లేదు. గ్యాప్ లేకుండా ఏడాదికి ఒక సినిమా చేస్తున్నా? చిత్ర సౌండింగ్ మాత్రం ఎప్పుడూ మిస్సింగ్ గా అనిపిస్తుంది. గత ఏడాది 'గ్యాస్ లైట్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అది ఫ్లాప్ అయింది. ఏడాది అనంతరం ఇటీవలే 'ఖేల్ ఖేల్ మే'తోనూ అలరించే ప్రయత్నం చేసింది. అది కూడా ఫ్లాప్ చిత్రంగానే మిగిలి పోయింది. ఇలా అమ్మడి కెరీర్ సోసోగా సాగుతోంది. మరి కొత్త ప్రాజెక్ట్ గురించి

## ఆ నవ్వులోనే ఉందా కిక్!

చెప్పడానికి ఎంత సమయం పడుతుందో చూడాలి. ఇక సోషల్ మీడియాలో కూడా చాలా రేర్ గానే ఫోటోలు పోస్ట్ చేస్తుంది. ఇన్ స్టా మీద ఆసక్తి తగ్గిందో? ఎందుకొచ్చిన తలబొబ్బి అని సైలెంట్ అయిందో ఈ మధ్య కాలంలో అయితే అమ్మడు ఏమాత్రం యాక్టివ్ గా కనిపించలేదు. స్లీవ్ లెస్ ఫ్రాకులో బ్యూటిఫుల్ సయిూ తాజాగా చాలా గ్యాప్ తర్వాత అమ్మడు వింటేజ్ గ్లామ్ అంటూ ఓ హాట్ ఫోటోతో నెటి జనుల ముందు కొచ్చింది. ఇదిగో ఇక్కడిలా వైట్ కలర్ ఔట్ ఫిట్ లో అమ్మడు బిగుసుకుపోయింది. క్లేవేజీ బ్యూటీని హైలైట్ చేస్తూ అగ్గిరాజేసింది. ఐబ్రోస్... మ్యాకప్... పెదాలకు పూసిన లిప్ స్టిక్ అన్ని ఓవర్ గానే ప్రాజెక్ట్ అవుతు న్నాయి. డ్రెస్ మ్యాచింగ్ చెవులకు దిద్దులు..యాక్సరసీస్ ప్రతీది అమ్మడి అందాన్ని మరింత హైలైట్ చేసాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. సొసగరి బ్యూటీకి యువత ఫిదా అవుతుంది. లుక్స్ గార్జియస్..బ్యూటీఫుల్ లేడీ అంటూ పొగిడేస్తున్నారు. లవ్ సింబల్స్ పోస్ట్ చేసి ప్రపోజల్స్ వర్షం

సినీ వాయిస్ CINEMA



## మత్తెక్కించే బ్యూటిఫుల్ సయిూ

అడివి శేష్ సరసన మేజర్ అనే పాన్ ఇండియా చిత్రంలో నటించిన సయిూ.. హిందీ పరిశ్రమలో దబాంగ్ 3తో తెరంగేట్రం చేసింది. నటుడు, దర్శకుడు మహేశ్ మంజ్రేకర్ వారసురాలిగా కెరీర్ ప్రారంభమైనా తనకంటూ ఒక ప్రత్యేకత ఉందని చాటుకోవడం కోసం సయిూ చాలా హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం తెలుగు తమిళం సహా హిందీలో అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. ఇంతలోనే సయిూ వరుస ఫోటోషూట్లు ఇంటర్నెట్‌లో అగ్గి రాజేస్తున్నాయి. తాజాగా సయిూ బ్లాక్ కలర్ స్లీవ్ లెస్ ఫ్రాకులో కనిపించింది. విభిన్నమైన హావభావాలు ప్రదర్శిస్తూ సయిూ ఫోటోషూట్ లో పాల్గొంది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో సయిూ ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఇవన్నీ అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. వృత్తిగతంగా చూస్తే.. అగ్రహీరో అజయ్ దేవగన్ తో కలిసి ఔరాన్ మే కహన్ దమ్ థా (అనువాదం.?వేర్ డిడ్ అదర్స్ హావ్ ద కరేజ్) లో నటించింది. నీరజ్ పాండే దర్శకత్వం వహించిన రొమాంటిక్ థ్రిల్లర్ లో దేవగన్, టబులకు జంటగా పదో సినిమా. జిమ్మీ షీర్‌గిల్, శాంతను మహేశ్వరి- సాయి మంజ్రేకర్ ఇందులో కీలక పాత్రలు పోషించారు. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఇటీవలే ఈ సినిమా విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది.




## షాకింగ్ రుహానీ శర్మ !

హిమచల్ ప్రదేశ్ నుంచి వచ్చిన మరో బ్యూటీ రుహానీ శర్మ ఇటీవల సౌత్ సినీ పరిశ్రమలో బిజీ నటిగా మారింది. చిలసౌ చిత్రంలో సుశాంత్ సరసన నాయికగా ఎంతో పద్ధతిగా కనిపించింది. హిమానీ అందం తనదైన ఆహార్యంతో ఆకట్టుకుంది. ఆ తర్వాత 'డర్టీ హరి' లాంటి బోల్డ్ మూవీలో బ్యాలెన్సింగ్ యాక్ట్ తో మైమరిపించింది. హిట్ - ది ఫస్ట్ కేస్ చిత్రంలోనూ అద్భుత నటనతో ఆకట్టుకుంది. అటుపై తెలుగు పరిశ్రమతో పాటు తమిళంలోను వరస అవకాశాలు అందుకుంటోంది. మరోవైపు సోషల్ మీడియాల్లోను రుహానీ భారీ ఫాలోయింగ్ సంపాదించుకుంది. తాజాగా రుహానీ షేర్ చేసిన ఓ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో అగ్గి రాజేసింది. రుహానీ రొటీన్ కి భిన్నంగా టూ బోల్డ్ గా కనిపించడమే దీనికి కారణం. ఆరంభం ట్రెడిషనల్ గా కనిపించిన రుహానీ, కాలక్రమంలో తనలోని గ్లామరస్ యాంగిల్ ని బయటపెడుతూ ఆశ్చర్యపరుస్తోంది. పక్కింటి అమ్మాయిగా నటిస్తూనే గ్లామరస్ పాత్రలకు యాప్ట్ అని ఫీలర్స్ వదులుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే... రుహాని తదుపరి నటుడు నాని సోదరి దీప్తి దర్శకత్వం వహించిన 'మీట్ క్యూట్' అనే సిరీస్ లో నటించింది. అలాగే యోడ్లీ ఫిల్మ్స్ నిర్మిస్తున్న 'ఆగ్రా' అనే చిత్రంతో బాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. ఈ సినిమాలో బోల్డ్ పెర్ఫామెన్స్ కి సంబంధించిన క్లిప్స్ లీకవ్వడంతో హెడ్ టర్నర్ గా మారింది. పుష్పలో శ్రీవల్లితో పుష్పరాజ్ రొమాన్స్ లా ఈ సిరీస్ లోను కొన్ని రొమాంటిక్ సీన్స్ లో రుహానీ యాక్ట్ ఆశ్చర్యపరిచింది. ఆగ్రా నుంచి బోల్డ్ రొమాంటిక్ క్లిప్స్, ఫోటోలు లీకయ్యాక రుహానీ అభిమానులు సోషల్ మీడియాల్లో చాలా ఆశ్చర్యం వ్యక్తం చేసారు. చాలా మంది షాక్ కి గురవ్వడమే గాక ఈ సిరీస్ వివాదాల గురించి చర్చించుకోవడం విశేషం. ముఖ్యంగా సాఫ్ట్ గా కనిపించే రుహానీ ఇలాంటి బోల్డ్ సీన్స్ లో నటించిందేమిటీ అంటూ ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు. ఆగ్రా మూవీని ఇంతకుముందు కేన్స్ లో ప్రదర్శించారు. కానీ భారత్ లో ఇంకా విడుదల కాలేదు.

క్రీడా వాయిస్

## ఫైనల్‌కు సిన్నర్




సిన్సినాటి ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్లోకి టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ క్ సిన్నర్ ప్రవేశించాడు. ఆదివారం రాత్రి జరిగిన తొలి సెమీఫైనల్లో సిన్నర్ 7-6(11-9), 5-7), 7-6(7-4)తో 3వ సీడ్, జర్మనీకి చెందిన జ్వెరేవ్‌పై విజయం సాధించాడు. హెూరాహెూరీగా సాగిన ఈ సెమీఫైనల్ మ్యాచ్ మూడు గంటల ఏడునిమిషాలసేపు సాగింది. మరో సెమీస్‌లో అన్‌సీడెడ్ టఫీ(అమెరికా) సంచలనం నమోదు చేశాడు. 15వ సీడ్ రూనే(డెన్మార్క్)ను ఓడించి ఫైనల్‌కు చేరాడు. ఈ మ్యాచ్ కూడా మూడుసెట్లపాటు సాగింది. రెండో సెమీస్‌లో టఫీ 4-6, 6-1, 7-6(7-4)తో రూనేకు ఝలక్ ఇచ్చాడు. సోమవారం రాత్రి జరిగే ఫైనల్లో టాప్‌సీడ్ సిన్నర్.. స్థానిక ఆటగాడు టఫీతో టైటిల్‌కై తలపడనున్నాడు. ఇక మహిళల సింగిల్స్ ఫైనల్లోకి 3వ సీడ్ సబలెంక(బెలారస్), 6వ సీడ్ పెగూలా(అమెరికా) ప్రవేశించాడు. పెగూలా 6-2, 3-6, 6-3తో బడోసా(స్పెయిన్)ను ఓడించగా.. సబలెంక 6-3 6-3తో టాప్‌సీడ్ ఇగా స్వైటెక్(పోలండ్)ను ఓడించి ఫైనల్‌కు చేరింది.

### తొలిరౌండ్‌లోనే ఓడిన నాగల్

విన్‌స్టోన్ ఓపెన్ ఎటిపి సూపర్-250 టోర్నమెంట్‌లో భారత సంచలనం సుమిత్ నాగల్ తొలిరౌండ్‌లోనే పరాజయాన్ని చవిచూశాడు. ఎటిపి సింగిల్స్ ర్యాంకింగ్స్ లో 77వ ర్యాంక్ ఆటగాడైన సుమిత్ సోమవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో 4-6, 2-6తో క్రొయేషియాకు చెందిన బోర్నా కోరిక్ చేతిలో వరుససెట్లలో ఓడాడు. ఈ మ్యాచ్ కేవలం ఒక గంటా 10 నిమిషాల్లోనే ముగిసింది. తొలి సెట్‌లో ఒక బ్రేక్ పాయింట్ సాధించి ప్రత్యర్థిపై ఆధిక్యతలో నిలిచినా.. ఆ తర్వాత వరుసగా పాయింట్లను చేజార్చుకొని ఓటమిపాలయ్యాడు. అమెరికా కాలేజ్ సర్క్యూట్‌లో దక్షిణేశ్వర్ సింగిల్స్ మెయిన్ డ్రాకు అర్హత సాధించలేకపోయాడు. క్వాలిఫయింగ్ ఈవెంట్ రెండోరౌండ్‌లో దక్షిణేశ్వర్ 3-6, 4-6తో నాల్గో సీడ్ లెర్నర్ టియెన్ చేతిలో పరాజయాన్ని చవిచూశాడు.

### షూటింగ్ జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌కు

## గుంటూరు వాసి ఎంపిక



పెరూ దేశం లిమాలో సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ ఆరు వరకు జరగనున్న జూనియర్ వరల్డ్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించేందుకు గుంటూరు శ్రీనగర్ కాలనీకి చెందిన నేలవల్లి ముఖేష్ ఎంపికయ్యారు. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఈ పోటీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారుల జాబితాను ఆదివారం ప్రక టించింది. గత ఆరు నెలలుగా పలు విభాగాల్లో జరిగిన సెలక్షన్ ట్రైల్స్‌లో విశేష ప్రతిభ కనబరిచిన ముఖేష్ మొత్తం ఆరు విభాగాలలో పది పతకా లకు పోటీ పడనున్నారు. పది మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంతో పాటు మిక్స్ విభాగంలోనూ, 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్, స్పోర్ట్స్ పిస్టల్, స్టాండర్డ్ పిస్టల్ 3 విభాగాల్లో వ్యక్తిగత, టీం విభాలకు ఎంపికయ్యారు. 50 మీటర్ల ఫ్రీ పిస్టల్ విభాగంలోనూ ముఖేష్ జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. ముఖేష్ షూటింగ్ శిక్షణ ప్రారంభించిన తొలినాళ్లలో, గుంటూరులోని అమరావతి రోడ్డులోని ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్‌లో సుబ్రహ్మణ్యేశ్వరరావు శిక్షణలో పది మీటర్ల ఎయిర్ పిస్టల్ భాగంలో జాతీయస్థాయికి చేరుకున్నాడు. అనంతరం మెరుగైన శిక్షణ కోసం పూణేలోని ఒలింపిక్ మెడలిస్ట్ గగన్ నారంగ్‌కు చెందిన గన్ ఫర్ గ్లోరీ షూటింగ్ అకాడమీలో గత రెండేళ్లుగా పది మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంతో పాటు 25 మీటర్లు, 50 మీటర్ల పిస్టల్‌లోని పలు విభాగాల్లో అంతర్జాతీయ స్థాయి కోచ్‌లు సి.కె చౌదరి, ఓవ్ కనీవ్‌ల శిక్షణలో జాతీయస్థాయిలో విశేషంగా రాణిస్తున్నారు. గత మూడేళ్ల నుంచి ముఖేష్ జాతీయ స్థాయిలో నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌తోపాటు, ఖేలో ఇండియా గేమ్స్‌లో కూడా రాష్ట్రానికి పదుల సంఖ్యలో పతకాలు అందించారు. కేంద్ర ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా అందిస్తున్న ఖేలో ఇండియా స్కీంతో పాటు దేశంలోని ఉత్తమ క్రీడాకారులకు ప్రాజెక్ట్ లీప్ కింద ఇస్తున్న శిక్షణ ముఖేష్‌ను జాతీయ స్థాయిలో మంచి క్రీడాకారునిగా ఎదగడానికి తోడ్పడింది. ముఖేష్ ప్రస్తుతం కె.ఎల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్నారు.

## అమన్‌కు 2వ ర్యాంక్



యునైటెడ్ ప్రపంచ రెజ్లింగ్ (యుడబ్ల్యు డబ్ల్యు) ర్యాంకింగ్స్‌లో అమన్ షెహ్రావత్ సత్తా చాటాడు. యుడబ్ల్యు డబ్ల్యు ప్రకటించిన 57కిలోల విభాగం తాజా ర్యాంకింగ్‌లో అమన్ షెహ్రావత్ 2వ ర్యాంక్‌కు ఎగబాకాడు. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన అమన్.. తాజా ర్యాంకింగ్స్‌లో 59,000పాయింట్లతో 2వ ర్యాంక్‌కు ఎగబాకాడు. పారిస్ ఒలింపిక్స్‌లో పతకం సాధించిన పిన్న వయస్కుడిగా రికార్డు పుటల్లోకెక్కిన అమన్.. పతక పోరులో 13-5పాయింట్ల తేడాతో ప్యూర్టోరికోకు చెందిన డారియన్ టోరు క్రూజ్‌ను చిత్తుచేసిన సంగతి తెలిసిందే. రెజ్లింగ్ విభాగంలో పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు దక్కిన ఏకైక పతకం అమన్ సాధించినదే. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు అమన్ 6వ ర్యాంక్‌తో ఉన్నాడు. జాతీయ సెలెక్షన్ ట్రయల్స్‌లో అమన్.. టోక్యో ఒలింపిక్స్ రజత పతకం సాధించిన రవి దహియాను ఓడించి 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. దీంతో 2008నుంచి ఒలింపిక్స్ రెజ్లింగ్ విభాగంలో భారత్‌కు ప్రతిసారి దక్కుతున్న ఓ పతకం రికార్డును అమన్ కొనసాగించాడు.ం

## హ్యాట్రిక్ పతకం లక్ష్యంగా నీరజ్



లాసన్నె వేదికగా డైమండ్ లీగ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఒలింపిక్స్ తర్వాత నీరజ్ చోప్రా తొలి టోర్నీ డైమండ్ లీగ్‌లో బరిలోకి దిగుతున్నాడు. సర్జరీని వాయిదా వేసుకొని మరీ నీరజ్ లాసన్నె డైమండ్ లీగ్‌లో అడుగుపెడుతున్నాడు. గత రెండు డైమండ్ లీగ్ పోటీల్లో పతకాలు సాధించిన నీరజ్ హ్యాట్రిక్ పతకంపై కన్నేశాడు. అయితే.. ఈసారి విజయం అతడికి అంత తేలిక కాకపోవచ్చు. ఎందుకంటే.. ఒలింపిక్స్‌లో 92.97 మీటర్ల దూరం విసిరిన అర్షద్ నదీమ్(పాకిస్తాన్)నుంచి నీరజ్ (89.94మీ.)కు ఈసారి గట్టి పోటీ ఎదురుకానుంది. అలాగే మిగతా జావెలిన్ త్రోయర్ల నుంచి నీరజ్‌కు ప్రమాదం పొంచి ఉంది. అందుకని భారత అథ్లెట్ ఈసారి 90 మీటర్ల మార్క్ అందుకోవడంపై దృష్టి పెట్టాడు. 90మీటర్ల మార్క్‌ను నీరజ్ చేరుకుంటే కెరీర్ బెస్ట్ త్రో తో రికార్డు నెలకొల్పనున్నాడు. ఆగస్టు 22నుంచి డైమండ్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. పారిస్ ఒలింపిక్స్‌లోనూ పతకంతో మెరిసిన నీరజ్ చోప్రా భారత అథ్లెటిక్స్‌కు వైభవం తెచ్చాడు. ఇప్పుడు లాసన్నె డైమండ్ లీగ్‌లో చోప్రా మూడో పతకం లక్ష్యంగా సాధన చేస్తున్నాడు. ఈ లీగ్‌లో నీరజ్‌కు గొప్ప రికార్డు ఉంది. మొదటిసారి 2022లో ఈటెను 89.08 మీటర్ల దూరం విసిరిన నీరజ్ విజేతగా నిలిచాడు. మరుసటి ఏడాది కూడా బల్లెంను 87.66 మీటర్ల దూరం విసిరి టైటిల్ నిలబెట్టుకున్నాడు. ఒలింపిక్ ఉత్సాహంతో ముచ్చటగా మూడో టైటిల్ కొల్లగొట్టేందుకు నీరజ్ సిద్ధమయ్యాడు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com